# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | శుక్రవారం, 19 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 195 | పేజీలు 08 | వెల : 6/-


## ప్రతీ జిల్లాకు హెలిప్యాడ్ ఏర్పాటు లక్ష్యం

**ఆరేండ్లలో విమానయానం రెట్టింపు**

**వచ్చే ఐదేండ్లలో 200 విమానాశ్రయాలకు విస్తరణ**

**మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడి**

**వేడుకగా వింగ్స్ ఇండియా 2024 ప్రారంభం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రతీ జిల్లాలో ఒక హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సిందియా అన్నారు. వచ్చే ఆరేండ్లలో విమానయాన ప్రయాణికుల రెట్టింపు కానుందని ఆయన అంచనా వేశారు. విమానాల కొనుగోళ్లలో అమెరికా, చైనా తర్వాత భారత్ అతిపెద్ద దేశంగా ఉందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన వింగ్స్ ఇండియా 2024 ఏవియేషన్ ప్రదర్శనను గురువారం మంత్రి జ్యోతిరాధిత్య లాంచనంగా ప్రారంభించారు. ఎయిరిండియా ఎయిర్‌బస్ ఎ350ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి వికె సింగ్, తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మిగతా 8లో..



## ఖమ్మం ఎంపిగా సోనియా గాంధీ తప్పితే నేనే

**సోనియా గాంధీ నిర్ణయం వచ్చే వరకు ఎవరు అభ్యర్థి కాదు..**

**కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి ప్రెస్ మీట్ కామెంట్స్..**

5లో..

# ప్రజలపై భారం మోపం

**ప్రత్యామ్నాయ ఆదాయ వనరులపై దృష్టి.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రజలపై భారం మోపకుండా ప్రత్యామ్నాయ ఆదాయ వనరులపై దృష్టి సారించి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్పష్టం చేశారు. వార్షిక బడ్జెట్ 2024-25 ప్రతిపాదనల రూపకల్పనలో భాగంగా గురువారం సచివాలయంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తోకలిసి వ్యవసాయం, మార్కెటింగ్, చేనేత జౌళి, ఉద్యాన వన, రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార /ప్రజాసంబంధాల శాఖలతో సమీక్ష నిర్వహించారు. ఆస్తులు సృష్టించి, వాటితో వచ్చే ఆదాయా న్ని ప్రజలకు పంచడానికి కృషి చేయాలని అధికా రులకు దిశానిర్దేశం చేశారు. ఆరు గ్యారంటీల అమలు, గడువు ముగిసిన భూముల లీజుపై దృష్టి సారించాలన్నారు.

### అసైన్డ్ భూములపై నివేదిక ఇవ్వాలి..

గత ప్రభుత్వం ధరణిలో 'కాస్తు' కాలమ్ తొలగించడంతో పాటు ప్రభుత్వ, అసైన్డ్, మాన్యం, ఎండోమెంట్, కొన్ని పట్టా భూములను పార్ట్-లో పెట్టి రైతుల హక్కులను కాలరాసిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏటా రెవెన్యూ సదస్సులు నిర్వహించి జమాబందీ చేసేవారని, 2014 తర్వాత ఈ విధానానికి స్వస్తి పలకడంతో రైతులు ఇబ్బంది పడ్డారని చెప్పారు. ధరణితో ప్రభుత్వ భూములు కొందరి చేతుల్లోకి వెళ్లాయని, వాటిని గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూశాఖను ఆదేశించారు. 2014 వరకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములు, గత ప్రభుత్వం వెనక్కి తీసుకున్న అసైన్డ్ భూములను ఏ అవసరాల కోసం వాడారు.. వెనక్కి తీసుకున్న భూముల్లో మిగిలి ఉన్న భూమి ఎంత? వంటి వివరాలతో సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరారు. ఆపద్బంధు, పిడుగుపాటు మృతులకు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించే



పథకాలను గత ప్రభుత్వం అమలు చేయలేదని అధికారులు వివరించారు. కేంద్రం ఈ పదేళ్లలో రాష్ట్రంలో 1.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి మాత్రమే నిధులిచ్చిందని, 2023-24లో ఇళ్ల నిర్మాణ పథకాన్ని తాత్కాలికంగా నిలుపుదల చేసిందని మంత్రులకు తెలిపారు. 2024-25లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సిద్ధం చేసిన ప్రతిపాదనలను వివరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 2లక్షల గాను 67 వేల ఇళ్లు పూర్తి చేశామని చెప్పారు. మిగతా 8లో..

## ఐటీఐల్లో టాటా సాంకేతిక నైపుణ్య కేంద్రాలు

**రూ.1,500 కోట్ల పెట్టుబడికి టాటా గ్రూప్ ఒప్పందం**

**ఉబర్ కంపెనీ సేవల విస్తరణకు కుదిరిన డీల్**

**క్యూ సెంట్రియో పెట్టుబడులతో 1000 ఉద్యోగాల కల్పన**

**రూ.231.5 కోట్లతో హెల్త్ కేర్ డివైజెస్ తయారీ కేంద్రం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సు తెలంగాణ ప్రభుత్వం పలు కంపెనీలతో ఒప్పందం చేసుకోవడానికి వేదికగా నిలుస్తోంది. గురువారం కూడా తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు మరికొన్ని కంపెనీలు ముందుకొచ్చాయి. అందులో ప్రముఖ ఐటీ కంపెనీ అయిన టాటా గ్రూపు రూ.1500 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. ఐటీ డెవలప్‌మెంట్, సర్వీసెస్ అందించే క్యూ సెంట్రియో కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. దీనివల్ల ఐటీ రంగంలో కొత్తగా వెయ్యి ఉద్యోగాలు రానున్నాయి. ఉబర్ గ్రీన్, ఉబర్ షటిల్ పేరుతో సేవలందించేందుకు ఉబర్ కంపెనీ ముందుకొచ్చింది. రూ.231.5 కోట్లతో హెల్త్ కేర్ డివైజెస్ తయారీ కేంద్రం ఏర్పాటు చేసేందుకు సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్ గ్రూప్ హెూల్డింగ్స్ గ్రూపు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నది. యువతకు శిక్షణ అందించేందుకు గానూ ఓ9 సొల్యూషన్స్ సప్లరు చైన్ స్కిల్ అకాడమీ ముందుకొచ్చింది. హైదరాబాద్‌లో సిస్ట్రా గ్రూపు డిజిటల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి వెయ్యి మందికి ఉపాధి కల్పించనున్నది. మిగతా 8లో..

## ఐనవోలు శ్రీ మల్లిఖార్జున స్వామి హుండీ లెక్కింపు

8లో..


స్వామి వారి ఆదాయం రూ.1,0070,265



## ఎమ్మెల్సీలుగా బల్మూరి వెంకట్, మహేశ్ గౌడ్ నామినేషన్లు

**22న ఉపసంహరణ అనంతరం ఫలితంపై ప్రకటన**

**రెండు స్థానాలకు ఇద్దరే నామినేషన్లు.. ఏకగ్రీవ ప్రకటనే తరువాయి**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

శాసన మండలిలో ఎమ్మెల్యే కోటాలో ఖాళీగా ఉన్న రెండు స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా బల్మూరి వెంకట్, మహేశ్ కుమార్ గౌడ్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల ఉప ఎన్నిక నోటిఫికేషన్ ఈనెల 11న వెలువడింది. నామినేషన్ల స్వీకరణకు గురువారం చివరి రోజు కాగా కాంగ్రెస్ అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను అసెంబ్లీ రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజర య్యారు. వీరితో పాటు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు గిడుగు రుద్రరాజు, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో పాటు పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. మిగతా 8లో..

# అదానీతో దోస్తీ.. అసలు మతలబేంటి?

**నాడు నిప్పులు.. నేడు పువ్వులా?**

**సిఎంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఫైర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలను ప్రజలకు వివరించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సూచించారు కాంగ్రెస్ 420 హామీలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. తెలంగాణ భవన్‌లో బిఆర్ఎ స్ పార్టీ మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశం గురువారం జరిగింది. సభకు మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, వి.శ్రీనివా స్‌గౌడ్, లక్ష్మారెడ్డి, కడియం శ్రీహరి, మాజీ స్పీకర్‌లు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదనాచారి, ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, మాజీ ఎంఎల్‌సిలు, జెడ్‌పి చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, పార్టీ జిల్లా శాఖ ల అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ మొన్నటివరకు ప్రధాని, అదానీ ఒకటే అని రేవంత్‌రెడ్డి మాట్లాడారని, దావోస్ సాక్షిగా అదానీతో అలయ్ బలయ్ చే సుకున్నారన్నారు. మిగతా 8లో..



TIMES OF VARTHA (19-01-24)fff_times of varha main (13-2).qxd 1/19/2024 5:59 AM Page 2



## తెలుగువారు ఆత్మ గౌరవంగా బ్రతుకుతున్నారంటే అది ఎన్టీ రామారావు పుణ్యమే



### యన్టీఆర్ 28వ వర్ధంతి సభలో మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

యన్టీఆర్ 28వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముందుగా ఎ.న్టీ.ఆర్ విగ్రహానికి పూలమాలవేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు.తదనంతరం జిల్లా తెలుగుదేశం ఆఫీసు నుండి వందలాది మందితో ర్యాలీగా వెళ్లి ఎన్టీఆర్ సర్కిల్ నందు గజమాలతో మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి తో కలిసి గజమాలవేసి నివాళులర్పించడం జరిగింది. తదనంతరము సభలో రేణుక చౌదరి మాట్లాడుతూ సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్ళు అని నమ్మిన స్వర్గీయ ఎన్టీఆర్ ఆదర్శ ప్రాయుడని అన్నారు. నాకు రాజకీయ ఓనమాలు నేర్పింది కూడా నందమూరి తారక ఎన్టీ రామారావు అని అన్నారు అదేవిధంగా బడుగు,బలహీన వర్గాల ప్రజలకు ఆశాజ్యోతిగా నిలిచి.అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు.ఈరోజు తెలుగువారు ఆత్మ గౌరవంగా బ్రతుకుతున్నారంటే అది ఎన్టీ రామారావు పుణ్యమే అని ఆమె కీర్తించారు. అనంతరము సుమారు 10వేల మందికి ఎన్టీఆర్ మార్కు వద్ద అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ,మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్,సాధు రమేష్ రెడ్డి, వాసిరెడ్డి భాస్కరరావు కన్నేటి పృథ్వి బైరు అప్పారావు కూచిపూడి జై,నాగళ్ళ లక్ష్మణ్,బాబు మందపల్లి రజిని చింత నిప్పు నాగేశ్వరరావు పావని తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రాములోరి సేవలో ధర్మపురి - ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అయోధ్యలో జరిగే భవ్యమైన రామమందిరం పునః ప్రతిష్టాపన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయాల శుద్ధికరణ కార్యక్రమంలో భాగంగా ఇందూర్ పట్టణంలో దశాబ్దాల చరిత గల ఖిల్లా రామలయాన్ని శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నిజామాబాదు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్య రామమందిరం పునః నిర్మాణం హిందువుల 500 ఏళ్లనాటి కళ అని, అది జనవరి 22న నెరవేర బోతుందని, ఎంతో మంది కరసేవకులు హిందువులు తమ ప్రాణాలను కోల్పోవడం జరిగిందన్నారు. నేటితో వారి ఆత్మలకు శాంతి చేకూరుతుంది అని, మనం అందరం ఎప్పుడెప్పుడు అని ఎదురు చూస్తున్న ఏళ్ల నాటి కళ సాకారం రాబోతుందన్నారు. మనమందరం చేసుకున్న పూర్వ జన్మ సుకృతం అని దేశమంతటా దీపావళి పండుగల దీనిని మనం జరుపుకోవాలని, అందులోనీ భాగంగా ఈ రోజు ఖిల్లా రామాలయం శుభ్రం చేసుకోవడం జరిగిందన్నారు. 20 తేదీన శంబుని గుడిని శుభ్రం చేయడం జరుగుతుందని, కాబట్టి ఇందూరులో ఉన్న హిందూ బంధువులు అందరు నేటి నుంచి తమ తమ డివిజన్ దగ్గర్లో ఉన్న దేవాలయాలని శుభ్రం చేసుకోవాలని, 22న ఇందూరు కాషాయమాయమై ప్రతి హిందువు ఆలయాలలో అర్చనలు, అభిషేకాలు, హెూమం వంటి కార్యక్రమంలో పాల్గొని అయోధ్య రామమందిర ప్రతక్ష ప్రసారాన్ని విక్షిస్తూ రామాపారాయణం చేయాలనీ, సాయంత్రం హిందూ సోదరిమనులు కనీసం ఐదు దీపాలు వెలిగించి హిందూ ధర్మ ఐక్యతను ప్రపంచ దేశాలకు చాటి చెప్పే విదంగా కన్నులపండుగగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బస్వ లక్ష్మి నరసయ్య, నాయకులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, పోతన్కర్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, మహిళ మోర్చా అధ్యక్షురాలు ప్రవళిక, స్థానిక కార్పొరేటర్ ఇల్లేందుల మమత -ప్రభాకర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు కొండ వీర్ శేఖర్ కార్పొరేటర్లు, మండల అధ్యక్షుడు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశాయిపేట్ గ్రామంలో ఉచితంగా కాషాయం జెండాలు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త ు బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయి పేట్ గ్రామంలో జనవరి 22 న అయోధ్యలో బాల రాముని ప్రతిష్టాపన జరుగుతున్న సందర్భంగా గురువారం రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ దేశాయిపేట్ వారి ఆధ్వర్యంలో ఇంటింటికి కాషాయపు జెండాలు, 500 సంవత్సరాల రామ భక్తుల పోరాట చరిత్రకు సంబంధించిన పుస్తకాలు,ప్రత్యేక సంచిక జాగృతి ని 500 కుటుంబాలకు ఇంటింటికి తిరిగి ఉచితంగా పంపిణీ చేయడంజరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీరామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ దేశాయిపేట్ గ్రామ సభ్యులు, కుల పెద్దలు, మహిళలు, యువకులు, తదితరులు, పాల్గొనడం జరిగింది.

## మందిర్ స్వచ్ఛత అభియాన్ మహెూత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎండాల లక్ష్మీనారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి తలపెట్టిన మందిర్ స్వచ్ఛత అభియాన్ మహెూత్సవంలో భాగంగా బీర్కూర్ మండలం తిమ్మాపూర్ లో గల తిరుమల తిరుపతి దేవస్థానం లో గురువారం దేవాలయం లో పరిశుభ్రత, స్వచ్ఛత అభియాన్ మహెూత్సవం నిర్వహించాడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, బాన్సువాడ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఎండల లక్ష్మీనారాయణ తోపాటు బీర్కూర్ మండల నాయకులు, బిజెపిజిల్లా కార్యవర్గ సభ్యులు నాగేళ్ల సాయి కిరణ్, బిజెపి కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు యాదవ్, అసెంబ్లీ కో కన్వీనర్ భూపాల్ రెడ్డి, ఇందూర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు దొర బాబు, తో పాటు వివిధ మండల ల అధ్యక్షులు, బిజెపి నాయకులు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు

## అద్దంకి దయాకర్‌ను అవమాన పరచిన కాంగ్రెస్ పార్టీ

### - తగిన మూల్యం చెల్లించక తప్పదు



టైమ్స్ ఆప్ వార్త - కామారెడ్డి

అద్దంకి దయాకర్ కు ఎం ఎల్ సి పదవి రాకపోవడం పట్ల జిల్లాలోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దయాకర్ కు పదవి ఇస్తానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అద్దంకి దయాకర్ దావోస్ పర్యటనలో చెప్పారు. మళ్ళీ తెరపైకి మహేష్ కుమార్ గౌడ్ ను తీసుక రావడం సరియైన పద్ధతి కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర కుల నాయకులకు ఎం ఎల్ సి పదవి ఇవ్వడం సరికాదన్నారు. అద్దంకి దయాకర్ కు మాట ఇచ్చిన ప్రకారం ఎం ఎల్ సి గా పదవి ఇవ్వక పోతే తగిన గుణ పాఠం చెబుతామని కామారెడ్డి జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఎడ్ల రాజు డిమాండ్ చేశారు.

## పంచాయితీ పన్నుల వసూళ్ళను మెరుగుపరుచుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ బి రాహుల్

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:



మండలంలోని పంచాయితీ పన్నుల వసూళ్ళను మరింత మెరుగు పరుచుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బి రాహుల్ అధికారులకు సూచించారు. మందమర్రి మండలంలో 2024-25 సంవత్సరానికి బిపిడిపి అభివృద్ధి ప్రణాళిక లను రూపొందించటకు గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు బి రాహుల్ మొదటగా మామిడిగట్టు గ్రామ పంచాయతీ గ్రామ సభ లో పాల్గొని తగు సూచనలు అందజేశారు. స్థానిక నర్సరీ ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా అంగన్వాడి పాఠశాల, ప్రాథమిక పాఠశాల సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో తనకు సంవత్సరం క్రితం నుండి రేషన్ రావడం లేదని గ్రామస్తుడు తెలుపగా ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేయ వలసిందిగా సంబధిత తహసిల్దార్ ను అదేశించారు. అనంతరం అదిల్ పెట్ గ్రామ పంచాయతీ లోని నర్సరీ ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతి పన్నుల వసూళ్ళ వివరాలు అడిగి తెలుసుకొని, ఇంకా మెరుగు పరుచుకొవాలని సంబధిత గ్రామ పంచాయితి సిబ్బందికి సూచించారు, తదుపరి వెంకటపూర్ గ్రామ పంచాయతి గ్రామ సభలో పాల్గొని, గ్రామ నర్సరిని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో ఎంపిడిఓ పి శశికళ, ఎంపిఓ బీరయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన బహుజనుల రాజ్యాన్ని సాధించిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్

### టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు సంజయ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

నిజమైన బహుజనుల రాజ్యాన్ని సాధించిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్, బహుజనుల ఆరాధ్య దేవుడు ఎన్టీ రామారావు అని టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు సంజయ్ కుమార్ అన్నారు. గురువారం ఎన్టీఆర్ 28వ వర్ధంతిని పురస్కరించుకొని మందమర్రి పట్టణంలోని టిఎన్టియుసి, టిడిపి పార్టీ కార్యాలయంలో బి సంజయ్ కుమార్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజల ఆరాధ్య దేవుడు మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని అన్నారు. రూపాయికి కిలో బియ్యం పేద ప్రజలకు ఇచ్చి భారతదేశంలో పేదల పెన్నిధిగా నిలిచారని, పటేల్, పట్వారి వ్యవస్థను రూపుమాపి బహుజనులకు నిజమైన స్వేచ్ఛ నిచ్చిన మహా నాయకుడు ఎన్టీఆర్ కొనియాడారు ఎన్టీఆర్ ఆశయ సాధనకు నిరంతరం తపిస్తున్న సంజయ్ కు పలువురు నాయకులు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి ఎండి షరీఫ్, జిల్లా నాయకులు వాసాల సంపత్, పట్టణ మహిళా అధ్యక్షులు ఆర్ జయ, కరిడే తిరుపతి, జిల్లా నాయకులు పెంచేకల్ రాజేశ్వర్ రావు, ట్రీ కోవెల కృష్ణయ్య, మండల నాయకురాలు సుగుణ, పట్టణ ఉపాధ్యక్షులు జూపక సంధ్య, కమలా, మండల ఇంచార్జి విజయగిరి శంకర్, గిర్నల్ శ్రీనివాస్, వద్నాల సత్యనారాయణ, చాట్ల పెల్లి రాజేష్, నర్సయ్య భాగ్య, జయస్ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎండాల లక్ష్మీనారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లబాద్ మండలం లోని కంసెట్ పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీ నారాయణ (భాయ్ సాబ్) భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన పాతకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చందూరి హనుమాండ్లు యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దొరబాబు, బిజెపి మండల అధ్యక్షులు సున్నం సాయిలు, ప్రధాన కార్యదర్శి మేకల రాములు యాదవ్, బ్యాంక్ మేనేజర్ రాహుల్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఆరోగ్యశ్రీసిబ్బందిసుధీర్ ,తదితరులు, పాల్గొన్నారు.

## అంగన్వాడి విద్యార్థులకు ప్రత్యేక వైద్య పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - రాజంపేట కామారెడ్డి



రాజంపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రాథమిక వైద్య ఆరోగ్య అధికారి రాజంపేట వైద్య అధికారి హరీష్ గౌడ్ ఆధ్వర్యం లో అంగన్వాడి విద్యార్థులకు ప్రత్యేక చికిత్సలు నిర్వహించారు.ప్రతి విద్యార్థిని, విద్యార్థులను న్యూట్రిషన్ ఫుడ్ లను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.హరీష్ గౌడ్, డా.దివ్య భారతి,ఏ న్ ఎం నీరజ,ఫార్మసీస్ట్ స్వప్న, అంగన్వాడి టీచర్ పుష్ప, తదితరులు హాజరయ్యారు.

## బారాస నుండి చందూరు మండల పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ (మాజీ ఎమ్మెల్యే) ఏనుగు రవీందర్ రెడ్డి,ఉమ్మడి రాష్ట్ర ఎంపీటీసీల ఫోరమ్ మాజీఅధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాస్ రావుసమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీ లో చేరిన చందూర్ మండల బీఆర్ఎస్ నాయకులు ఎక్స్ వైస్ ఎంపీపీ కల్లూరి రాంరెడ్డి, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తోళ్ళ అశోక్ రెడ్డి,మాజీ విండో సభ్యుడు కనగల కిషోర్,మాజీ రైతు సమన్వయ అధ్యక్షుడు ఆర్కల నర్సారెడ్డి, జి. పి.మాజీ మెంబెర్ బొట్టె హన్మండ్లు యాదవ్,జెగ్గారి శేఖర్ రెడ్డి,అంబేపు సాయ రెడ్డి,అట్నాల గంగాధర్ చేరారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అన్నగౌని దశ గౌడ్,సైదులు,తోపాటు తదితరులు బాన్సువాడ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోయిడి లక్ష్మణ్ ముదిరాజ్, తదితరులు, పాల్గొన్నారు.

## జిపి కార్యదర్శులతో, ఎన్ ఆర్ ఈ జీ ఎస్ సిబ్బందితో సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త - రాజంపేట


మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ప్రణాళిక మండల పరిషత్తు ప్రణాళికల గురించి జి పి డి పి గురించి వాటితో చేపట్టబోవు పనుల గురించి క్లుప్తంగా వివరించారు. గ్రామాలలో పెంచబడుతున్న నర్సరీలను వేప, కానుగ, మొక్కలను పెంచి వాటికి సంబంధించిన మెయింటెన్ రిజిస్టర్ కూడా వ్రాయాలని, త్వరలోనే సెంట్రల్ టీం వచ్చే అవకాశం ఉన్నందున నర్సరీలో రోజుకు రెండుసార్లు నీరు పట్టాలని, కొన్ని చోట్ల ప్రైమరీ బెడ్స్ లో సీడ్ వేయకుండా ఉన్నచోట వెంటనే వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాలకిషన్, ఎంపీఓ రఘురాం, టి ఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
19-01-2024


## ఇన్ క్రిడబుల్ ఇండియా వెంచర్ నుండి అక్రమంగా ప్రభుత్వ రాళ్లు మట్టిని తరలిస్తున్న

# ఆరుగురు ప్రముఖులపై క్రిమినల్ కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



యాదాద్రి భువనగిరి జిల్లా, మండలం రాయగిరి గ్రామ శివారులో ఇన్ క్రిడబుల్ ఇండియా ప్రాజెక్టు కుండా ప్రభుత్వం తీసిన కాళేశ్వరం ప్రాజెక్ట్ మట్టి, రాళ్లను అక్రమంగా, చట్ట విరుద్ధంగా లారీలతో తలుస్తున్న ఆరుగురు ప్రముఖ రాజకీయ నాయకుల తో పాటు జెసిపి యజమాని వంశీ పై భువనగిరి రూరల్ పోలీసులు క్రిమినల్ కేసును నమోదు చేశారు.ఎఫ్ ఐ ఆర్ నంబర్ 431/2023 తేదీ 28/12/2023 లో పేర్కొన్న వివరాల ప్రకారం అమోరాష్ చంద్ర తండ్రి జె వి రాయ్ సీనియర్ మేనేజర్ ఇన్ క్రి డబుల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో సీనియర్ మేనేజర్ గా పనిచేస్తున్నట్లు పేర్కొనబడింది. ఆ కంపెనీ 315 ఎకరాలలో రియల్ ఎస్టేట్ వెంచర్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మల్లేశ్వరం కెనాల్ ప్రాజెక్టు లో భాగంగా తవ్విన మట్టి, రాళ్లు కాలువకు ఇరువైపులా మట్టి దిబ్బలుల తో పాటు రాళ్ళను వేసి ఉండిరి. ఈ రాళ్లు మట్టిదిబ్బలను రాత్రి వేళ్ళలలో జెసిబి, లారీల సహాయంతో గత ఆరు నెలలుగా సమీప వెంచర్ లోకి వంశి తో పాటు అనీష్ రెడ్డి, మోహన్ రావు, రమణారెడ్డి, కాయితి వెంకటరెడ్డి అను ప్రముఖ రాజకీయ పలుకుబడి కలిగిన వారు తరలిస్తుండగా కంపెనీ సూపర్ వైజర్ ఆంజనేయులు అడ్డుకొని అనుమతి లేకుండా ఎలా తరలించుకుని పోతున్నారని ప్రశ్నించగా అతనిని అనీష్ రెడ్డి అని అతను రాత్రి వేళలో కాపలా కాసే సూపర్వైజర్ ను భయభ్రాంతులకు గురిచేసినట్లు ఫిర్యాదులో పేర్కొనడంతో భువనగిరి రూరల్ ఎస్సై వి సంతోష్ కుమార్ క్రైమ్ నెంబర్ 431/2023 అండర్ సెక్షన్ 379 ఐపిసి మరియు సెక్షన్ 21 మైన్స్ మినరల్ డెవలప్మెంట్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్ 2021 అనుసరించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ మధ్యకాలంలో ఎఫ్ఐఆర్ లో పేర్కొనబడిన అందరూ రాజకీయ పలుకుబడి కలిగిన రియల్ వ్యాపారవేత్తలు కావడంతో కేసు మాఫీ కోసం మన ప్రయత్నాలు జరుగుతున్నట్లు విశ్వసినేయ సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్ట్ త్రవ్వకాలలో సందర్భంగా కెనాల్ కు ఇరువైపులా వేసిన వేల మెట్రిక్ టన్నుల మట్టిని జెసిపి యజమానులు, ట్రాక్టర్ల ద్వారా వెంచర్లు చేసే వారికి విక్రయించుకొని లక్షలాది రూపాయలు అర్జించినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ప్రాజెక్టుకు తీసుకెళ్లే ఇసుకను ఓ వెంచర్ల నిర్మాణానికి వాడుతున్నారు. లక్షల రూపాయలు విలువ చేసే మట్టిని అక్రమంగా తరలించారు. ఆంధ్ర కాంట్రాక్టర్కు కొమ్ము కాస్తున్న మదర్ డైరీ డైరెక్టర్ కాతుయితి వెంకట్ రెడ్డి. యజమానికి తెలవకుండా భూమిలో నుండి మట్టిని తరలించిన ఆరుగురు పై ఫిర్యాదు చేసిన భూ యజమాని. ఆరుగురు పై కేసు నమోదు చేసిన పోలీసులు. కాయితి వెంకటరెడ్డి, కవిత అనీష్ రెడ్డి, ఇసుక అక్రమ రవాణా దారుడు మోహన్ రావు, రమణారెడ్డి, అక్రమ మట్టి తరలింపు ఇసుక తరలింపు సహకరించిన ఎస్సై మహేష్, మట్టి తరలింపుకు సహకరించిన వంశీ లపై కేసు నమోదు. జిల్లా కలెక్టర్ కార్యాలయంకు మూతపెట్టి దూరంలో ఉన్న వెంచర్ల లోకి రాత్రికి రాత్రి లక్షలాది రూపాయలు విలువచేసే మట్టి తరలించారు. ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టుకు ఇసుకను తరలించడం ఆవిష్కరణ కూడా అక్రమంగా ఆ వెంచర్ లోకి తరలించి సిసి రోడ్ల నిర్మాణం వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. ఆంధ్ర కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తున్న బీఆర్ఎస్ నాయకుడు కాయితి వెంకటరెడ్డి. కేసు నమోదైన పక్కదారి పట్టించాలని చూస్తున్న రూరల్ పోలీసులు. అసలు దొంగలను వదిలేసి కూలికి వెళ్ళిన వంశీ పై కేసు నమోదు..

## తమ్మినేనిని పరామర్శించిన డిప్యూటీ సీఎం భట్టి



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

హైదరాబాద్ ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరామర్శించారు. గుండెపోటుతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తమ్మినేని వీరభద్రం ఆరోగ్య పరిస్థితి గురించి ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.తమ్మినేని వీరభద్రం సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించిన డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ క్యాంపెయిన్ కమిటీ కో కన్వీనర్ అజ్మతుల్లా తదితరులు ఉన్నారు.

## నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల నేరడ గ్రామంలో మండల అధ్యక్షులు నున్న తాజుద్దీన్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించడం జరిగింద.ఈసందర్భంగా 1982 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతికాలంలోనే అధికారంలోకి తీసుకొచ్చిన ఎన్టీఆర్ కి దక్కిందనీ కొనిఆడారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు పానకాలు-పఠాన్ సొందు-షేక్ సొందు-పుల్లారావు-రామారావు-కృష్ణ-అల్లిక శ్రీను-చెవుల పుల్లయ్య -కళ్యాణ్-కొల్లి బాబు తదితర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## తమ్మినేని కి మంత్రి పొంగులేటి పరామర్శ



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

లంగ్స్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ హైదరాబాద్ లోని ఎఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్య సేవలు అందించి త్వరగా కోలుకునేలా కృషి చేయాలని డాక్టర్లకు సూచించారు. మంత్రి పొంగులేటి వెంట ఖమ్మం జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయబాబు తదితరులు ఉన్నారు.

## కో కో విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన ఏబీవీపీ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త ు బాన్సువాడ:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో యువజన వారోత్సవాలు జరిగాయి.18,19 తేదీలలో నిర్వహించిన వారోత్సవాలలో ఠాగూర్ కాలేజ్ గర్ల్స్ ఖో ఖో లో విజేతగా నిలిచారు వారికి గురువారం నాడు ఆధ్వర్యంలో నాయకులు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీజోనల్ ఇన్చార్జ్ జేశ్వంట్,ఆనంద్.స్పోర్ట్స్ ఇంచర్జ్ రాకేష్, అబి , షేక్,సిద్దార్థ్,పట్టణ హనుతెజ్,నాయకులు ఆనంద్,అరవింద్,శివకుమార్,తదితరులు, పాల్గొన్నారు

## బీసీ సంఘం బాన్సువాడ నియోజకవర్గం ఇన్చార్జిగా గంట్యాల బాలకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



జాతీయ బిసి సంక్షేమ సంఘం బాన్సువాడ నియోజకవర్గం ఇన్చార్జిగా గంట్యాల బాలకృష్ణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రతి మండలంలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి బీసీల సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు చేస్తామని హామీ ఇచ్చారు. తన నియమాకా నికి కృషి చేసినజాతీయ బీసీ సంఘం రాష్ట్ర,జిల్లా, నాయకులకు, ముఖ్యులకు,ఎరుపేరునా కృతజ్ఞతలు,ధన్యవాదాలు, తెలియజేశారు.

## సొసైటీ బ్యాంక్ మేనేజర్ మంజుషకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని





మండల పరిధిలోని నాగులవంచ కోఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ నందూరు మంజు షా కు ఘన సన్మానం చేసినారు .ఆమె ఇటీవల బదిలీపై చింతకాని కోపరేటివ్ బ్యాంకు నుంచి ఏనుకూరుకు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఆమెను గ్రామస్తులు,బ్యాంక్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో సర్పంచ్ ఆలస్యం నాగమణి,బ్యాంక్ సీఈవో శ్రీనివాసరావు,గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు అంబటి శాంతయ్య,గ్రామస్తులు వంకాయలపాటి సత్యనారాయణ,అంబటి సైదేశ్వర రావు,మద్దినేని వెంకటేశ్వరరావు, ఆలస్యం బసవయ్య,అంబటి లచ్చ య్య తోటకూర నాగేశ్వరరావు( చిన్న),అంబటి సత్యనారాయణ,బ్యాంకు మేనేజర్ ఆర్ చతన్య, బ్యాంకు సిబ్బంది హరీష్ కుమార్,లావణ్య,త్రివేణ,నాగేశ్వరరావు, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత ఎన్టీఆర్ 28వ వర్ధంతి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ శివారులోని కమ్మసంఘంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 28 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమానులు రక్తదాన, అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి, కౌన్సిలర్ శరత్ రెడ్డి లు విచ్చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదానం చేసిన యువకులకు, న్యాయవాదులకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు శివన్నారాయణ, టీడీపీ జిల్లా కార్యదర్శి హనుమంతరావు, గాంధీ, రంగారావు, న్యాయవాదులు గంగారెడ్డి, దత్తు, బానోత్ రమేష్, శంకర్, అడ్లూరి శ్రీనివాస్ ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు

## జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని మహాత్మా జ్యోతీభాపూలే గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ సత్యనాథ్ రెడ్డి గురువారం ఒక్క ప్రకటనలో పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి 6, 7, 8వ తరగతుల్లో ఖాళీ సీట్లలో ప్రవేశాలకోసం బీ సీ, ఎస్టి, ఎస్సీ, ఈబీసీ లలో అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాగా, దరఖాస్తుకు ఈనెల 20వ తేదీ వరకు గడువు పొడిగించగా ఫిబ్రవరి 11న ప్రవేశపరీక్ష ఉంటుందని తెలిపారు.

## ఎన్టీఆర్ కు టీడీపీ నాయకుల ఘన నివాళులు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండలంలోని పంటఖుర్దు, ఎరాజ్ పల్లి, సాలుర మండలంలోని జాడీ గ్రామాలలో గల ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ ఇంచార్జి కోట గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ వి హనుమంతరావు, పార్లమెంటు ఉపాధ్యక్షులు పావులూరి వెంకటేశ్వరరావు, బోధన్ పట్టణ అధ్యక్షులు భాస్కర్, ప్రధాన కార్యదర్శి సాయిబాబా, ఈశ్వర్రావు బోధన్ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు అధ్యక్షులు సచిన్ పటేల్, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ ను సన్మానించి జిల్లా నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఉపఎన్నికలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా నిజామాబాద్ జిల్లా వాస్తవ్యులు మహేష్ కుమార్ గౌడ్ ను నియమించిన సందర్భంగా నిజామాబాద్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు మహేష్ కుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అందరూ కలిసి మహేష్ కుమార్ గౌడ్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు పిసిసి ఉపాధ్యక్షుడు తహెర్ బిన్ హాందన్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులు అన్వేష్ రెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంతిరెడ్డి రాజారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా నామినేషన్ దాఖలు చేసిన మహేష్ కుమార్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా గురువారం అసెంబ్లీలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, సీనియర్ నాయకుడు వి. హనుమంతరావు, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తదితరులతో కలిసి మహేష్ కుమార్ గౌడ్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. మరో సెట్ నామినేషన్ ను జిల్లాకు చెందిన సీనియర్ శాసనసభ్యుడు, మాజీ మంత్రి, సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీ మధుయాష్కిలతో కలిసి రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారు.

TIMES OF VARTHA (19-01-24)ffF_times of varha main (13-2).qxd 1/19/2024 5:59 AM Page 4



# 21న ఉమ్మడి జిల్లా స్థాయి ఖో ఖో జట్ల ఎంపిక పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21న ఆదివారం ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ఖో ఖో ఒకరోజు జిల్లా స్థాయి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి మహమ్మద్ అతీఖుల్లా తెలిపారు. ఈ ఎంపికలకు కాకతీయ చేయూత చారిటబుల్ ట్రస్ట్ బోధన్ (కమ్మ సంఘం) సహకారంతో బోధన్ కమ్మ సంఘం మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ వెంట ఒరిజినల్ ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోస్ తీసుకురావాలన్నారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనే జట్ల వివరాలు తేదీ 20వ తేదీ శనివారం సాయంత్రం 5గంటల లోపు నిజామాబాద్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ నిర్వహణ కార్యదర్శి నాగేశ్వర రావుకు ఫోన్ నంబర్స్ 8555996271, 7396541233, 9676269988కు నంబర్లకు ఫోన్ ద్వారా గాని లేదా వాట్సప్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. ఈ క్రీడా పోటీల్లో పాల్గొనే జట్లు 21వ తేదీన ఉదయం 8 గంటలకు తప్పనిసరిగా క్రీడా ప్రాంగణంలో హాజరు కావాలన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బోధన్ ఆర్డీఓ రాజా గౌడ్ ముఖ్య అతిథిగా, విశిష్టా ధితులుగా బోధన్ ఎసిపి కిరణ్ కుమార్, బోధన్ కమ్మ సంఘం సభ్యులు పాల్గొంటారని సంఘం అధ్యక్ష కార్యదర్శులు భూమా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం. డి. అతీకుఎల్లా తెలిపారు.

# నేడు జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో ఆటో వేలం



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ అధికారి రవీందర్ రాజు ఆదేశాల మేరకు పట్టుబడిన ఆటో టి ఎస్ 17 టి 0025 ను శుక్రవారం వేలం వేయడానికి సిద్ధంగా ఉంచారు. తేదీ 19-01- 2024 రోజు ఉదయం 11గం.లకు వేలం ప్రారంభమవుతుందని, ఆసక్తి గలవారు 5000 రూ/-డిపాజిట్ ఉంటుందని,ప్రారంభ ధర 42,000 వేల రూ.లుగా నిర్ణయించినట్లు ఎక్సైజ్ సీఐ విజయ్ కుమార్ పత్రిక ప్రకటనలో గురువారం తెలిపారు. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

# ఉత్నూర్‌లో ఉన్న వాణి విద్యాలయం ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై చర్యలెప్పుడు

## విద్యార్థుల భవిష్యత్తుకూ దారి చూపాల్సిన పాఠశాల ఇది, విద్యార్థులనూ ఎలా చైతన్యవంతులను చేస్తుంది?

## డబ్బుంటే అధికారిని కాదు అధికారనే కొనచ్చు అంటున్న ఈ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం..!

## విద్యాశాఖకూ మచ్చ తెస్తున్న మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు

## ( ఏ. ఐ. ఎస్. బి. ) జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



సదశివానగర్ మండలం ఉత్నూర్ గ్రామంలో ఉన్న వాణి విద్యాలయం ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఇష్టాను సారంగా వ్యవహారిస్తు అధికా పిజులు వాసులు చేస్తున్నారని ( ఏ.ఐ. ఎస్. బి.) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాణి విద్యాలయం ప్రైవేట్ స్కూల్లో అర్హులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేపడుతలేరని,కేవలం ఇంటర్,డిగ్రీ పాస్ పేయిల్ అయినా వారితోనే విద్యాబోధన కొనసాగిస్తునరాని ఆయన పేర్కొన్నారు. ఈ పాఠశాలలో పిల్లలు ఆడుకోవడానికి అరకొరగా ఆట స్థలాలు ఉన్నాయని,ఫైర్ సేఫ్టిలు సరైన వసతులు ఏమాత్రం లేవని ఆయన అన్నారు.పాఠశాలలు ప్రారంభం అయి ఆరు నేలలు కూడ గడవక ముందే ఎగ్జామ్స్ పీజులు,గేమ్స్ పీజులు,స్పెషల్ తరగతులు దీనికి తోడు బస్సుల పీజులు అంటూ విద్యార్థుల తల్లీ,తండ్రుల దెగ్గర అధికా పీజులు వాసులు చేస్తున్నారని ఆయన అన్నారు.అందుకనివెంటనే ఈ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం పై మండల విద్యాధికారి,జిల్లా విద్యాశాఖ అధికారూలు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులనూ కోరారు.లేని యెడల ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ విద్యార్థి సంఘాం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ నూ జిల్లా విద్యాశాఖ ఆఫీస్‌లను ముట్టడిస్తామని ఘాటుగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ జిల్లా బాలికల జట్టు కైవసం





## తృతీయ స్థానం దక్కించుకున్న బాలుర జట్టు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీని నిజామాబాద్ జిల్లా బాలికలు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా బాలుర విభాగంలో అదిలాబాద్ జట్టు టోర్నీ ఛాంపియన్లుగా నిలిచారు. ఈనెల 16 నుంచి 18 వరకు సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల ఆర్మూర్ క్రీడా మైదానంలో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర సాఫ్ట్ బాల్ పోటీల ముగింపు కార్యక్రమానికి సాంఘిక సంక్షేమ విద్యా సంస్థల ప్రాంతీయ అధికారిని అలివేలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, గెలిచిన క్రీడాకారులు అదే స్పూర్తితో ముందుకు వెళ్లాలని, ఓటమి చెందిన క్రీడాకారులు వచ్చే సంవత్సరం గెలుపు కోసం కృషి చేయాలన్నారు. జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సంగీతరావు మాట్లాడుతూ ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు చత్తీస్గఢ్ రాష్ట్రంలో జరిగే జాతీయ పోటీలో తెలంగాణ రాష్ట్ర జట్టును ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కే. శోభన్ బాబు మాట్లాడుతూ సాఫ్ట్ బాల్ జిల్లా క్రీడాకారులు క్రీడ కోటలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి అందులో స్థిరపడడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా క్రీడాకారులు రాష్ట్రంలోని అత్యధిక 15 మంది క్రీడాకారులు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దుర్గారెడ్డి, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. మల్లేష్ గౌడ్, టోర్నమెంట్ రాష్ట్ర పరిశీలకుడు యూనిస్ పాషా, నాగరాజు, సుద్దపల్లి పాఠశాల ప్రిన్సిపల్ గోదావరి, వేల్పూర్ పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్వర రావు, అనిల్, నవీన్, సుజాత, ప్రేమ, లత, జోష్న, స్వప్న, మానస, వినోద్, రాజేందర్, ప్రవీణ్, రాజు, కోచ్ లు నరేష్, మౌనిక పాల్గొన్నారు.విజేతలు వీరే :బాలికల విభాగంలో నిజామాబాద్ జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించి విజేతగా నిలిచి ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. అదేవిధంగా మహబూబ్నగర్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి రన్నరప్ ట్రోఫీని అందుకుంది. కరీంనగర్ జట్టు తృతీయ స్థానాన్ని దక్కించుకుంది.బాలుర విభాగంలో : అదిలాబాద్ జిల్లా బాలుర జట్టు టోర్నీ ఛాంపియన్షిప్ ను సొంతం చేసుకుంది. మెదక్ జిల్లా జట్టు రన్నర్ అప్ ట్రోఫీని అందుకుంది. నిజామాబాద్ జిల్లా జట్టు తృతీయ స్థానాన్ని దక్కించుకుంది.

# బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



హైదరాబాద్‌లో తెలంగాణ అసెంబ్లీ భవన్ లో ఎమ్మెల్యేల చేత ఎన్నుకోబడే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిలుగా నామినేషన్ వేసిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బలమూరి వెంకట్ ను ఎన్ ఎస్ యు ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరద భట్టు వేణు రాజ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం అమరవీరుల స్థూపానికి పూలమాలతో వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేణు రాజ్ మాట్లాడుతూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎన్నికై రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో ముఖ్య పాత్ర పోషించిన మా నాయకుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు చేసిన ఏఐసీసీ, టిపిసిసి అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. తెలంగాణ 2014 రాష్ట్ర ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులను విద్యార్థులను మోసం చేస్తూ నిరుద్యోగుల కోసం మా కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం తరపున విద్యార్థుల కోసం నిరంతరం విద్యార్థుల పక్షాన పోరాడుతూ పోలీస్ లాఠీ దెబ్బలు తిని జైలు, ఎన్నో కేసులు భరించి తెలంగాణలో 2024 కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తర్వాత మా పోరాటాన్ని గుర్తించి యువకునిగా మా సోదరునడు బల్మూర్ వెంకట్ కు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి, అధిష్టాననికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలందించిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేస్తున్న బల్మూరి వెంకట్ కు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రకటించడం మా ఎన్ ఎస్ యు ఐ కి అరుదైన గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఎన్ ఎస్ యు ఐ విభాగంలో కష్టపడి పనిచేసిన వారికి భవిష్యత్తులో మంచి భవిష్యత్తు ఉంటుందనడానికి వీరి నియామకమే ప్రత్యేక ఉదాహరణ అని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో, జిల్లాలో కష్టపడిన నాయకులకు కూడా సరైన న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్ పటేల్, నిఖిల్ రెడ్డి, సందీప్ రెడ్డీ, శివ, అప్సర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు బిచ్కుంద మండల సమావేశం...



టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద

బిచ్కుంద మండల ప్రజా పరిషత్ సమావేశం శుక్రవారం నాడు, ఉదయం 11 గంటలకి మండల పరిషత్ కార్యాలయంలో, ఎంపీపీ అధ్యక్షులు అశోక్ పటేల్ ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు హాజరవుతున్నారని ఎంపీడీవో ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, వివిధ శాఖల అధికారులు, హాజరు కావాలనికోరారు.

# రిపబ్లిక్ డే వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

## ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్



టైమ్స్ అఫ్ వార్త - మందమర్రి

సింగరేణి ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు పూర్తి చేయాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ అధికారులకు ఆదేశించారు. గురువారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో పలు విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ, ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో వైభవంగా రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించాలని, వీక్షకులకు ఇలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, డివైజిఎం, ఈఅండ్ఎం జి నాగరాజు, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, ఏరియా స్టోర్ ఎస్ఈ (ఈఅండ్ఎం) పైడిశ్వర్, రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ డివైసీఎంవో ఎం ఉష, పలు డిపార్ట్మెంట్ల అధికారులు, అన్ని గనుల మేనేజర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి బల్మూరి వెంకట్‌ను కలిసిన మహంత్ అర్జున్



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించగా మాజీ ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం జిల్లా ఇంఛార్జి మహంత్ అర్జున్ కుమార్ గురువారం గాంధీ భవన్ లో బల్మూరి వెంకట్ ను మర్యాద పూర్వ కంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేయడంతో పాటు,విద్యార్థుల సమస్యల పై అనేక పోరాటాలు చేసిన బల్మూరి వేంకట్ రానున్న రోజుల్లో ఉన్నత పదవులు పొందాలని మహంత్ అర్జున్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# క్రీడాకారులకు, దుస్తుల పంపిణీ



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మందమర్రి జిఎం ఏ మనోహర్ ఆధ్వర్యంలో డబ్ల్యూపి, ఎస్ అండ్ జిఏ క్రీడాకారులకు, క్రీడాకారిణిలకు, కళాకారులకు 2022-23 సంవత్సరం నాటి క్రీడా దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ మాట్లాడుతూ,రాబోవు రోజుల్లో క్రీడా స్ఫూర్తితో క్రీడలలో పాల్గొని సింగరేణి సంస్థ మంచి పేరు తీసుకురావాలని, కోల్ ఇండియా స్థాయిలో మరెన్నో బహుమతులు గెలుపొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలెంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, అధికార సంఘం అధ్యక్షులు పైడిశ్వర్, డివైపిఎం మైత్రేయ బందు, క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్, క్రీడల సమన్వయకర్త రవికుమార్, జనరల్ కెప్టెన్ చిన్నయ్య, గ్రౌండ్ ఇన్చార్జ్ నస్పూర్తి తిరుపతి, అధికారులు,యూనియన్ నాయకులు,క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతి..

## సందర్భంగా క్రీడా పోటీలు.





టైమ్స్ ఆఫ్ వార్త- బిచ్కుంద.

సంస్కృతి సంరక్షణ సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గం స్థాయిలో స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతులు సందర్భంగా, క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. క్రీడా పోటీలను కామారెడ్డి జిల్లా నోడల్ అధికారి షేక్ సలీం సర్ ప్రారంభించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ యువతకు స్ఫూర్తిదాయకం స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సంరక్షణ వ్యవస్థాపకులు భానుదాస్ రావు కులకర్ణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి , కళాశాల అధ్యాపక బృందం, ముప్పిడి వెంకట్, నాగరాజ్, రాహుల్, శ్రీకాంత్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
19-01-2024


# ఖమ్మం ఎంపిగా సోనియా గాంధీ తప్పితే నేనే

**సోనియా గాంధీ ఖమ్మం సంతోషం.సోనియా గాంధీ నిర్ణయం వచ్చే వరకు ఎవరు అభ్యర్థి కాదు. కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి ప్రెస్ మీట్ కామెంట్స్..**



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఖమ్మం కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సోనియా గాంధీ తప్పితే నేనే అని మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి స్పష్టం చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో వెరాప్టు చేశిన విలేకరుల సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి మాట్లాడారు. మాజీ మంత్రి పువ్వాడ ఓటమి వలన ఖమ్మం నగరంలో ఒకరకమైన స్వేచ్ఛ మనోధైర్యం ఇప్పుడు కనపడుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇదే తీర్పు వస్తుంది. ఇందాకే ఎన్.టి.ఆర్ 28 వర్ధంతి కి వెళ్లాను, భవిష్యత్తులో కూడా కలిసి పని చేస్తామని ఆమె చెప్పారు భవిష్యత్తులో నేను కూడా బస్సుల్లోనే తిరగాలను కుంటున్నాను అంత సౌకర్యంగా ఉంది. మగవాళ్ళ కంటే ఆడవాళ్ళు ఎక్కువగా బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. ఇంకా 20 సవత్సరాలు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండాలని మహిళలు కోరుకుంటున్నట్లు చెప్పారు.నిరుద్యోగ సమస్య మీదే తమ ప్రభుత్వం ఏర్పడిందని, నిరుద్యోగులకు మేము ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. ఇక్కడ రెండు కేంద్రీయ విద్యాలయాలు ఖమ్మం నుండి గార్ల వరకు రైల్వే ప్లాట్ ఫాం లు నేను ఎంపి గా ఉన్నప్పుడు తీసుకొచ్చినవేనన్నారు.ఫిష్ రీసెర్చ్ స్టేషన్ పాలేరు లో తాను ఉన్నప్పుడే ఏర్పాటు చేశానని చెప్పారు.కొత్తగూడెం లో ఎయిర్ పోర్ట్ కోసం సర్వే చేపించటం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖా మంత్రి తో మాట్లాడి ఎక్కువగా పంటలు వేసే విధంగా చేస్తానన్నారు.పువ్వాడ తాగే నీళ్లే నా మోచేతి నీళ్లే అన్నారు. మాజీ మంత్రి ఎన్ని కేసులు పెట్టినా తట్టుకొని నిలబడ్డందుకు ముస్తఫా ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు.తరుణి హాట్ ను మళ్ళీ తిరిగి తెరిపించెందుకు కృషి చేస్తనన్నారు. ఖిల్లా కు సౌండ్ లైట్ షో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి, నిస్వార్ధ కాంగ్రెస్ కార్యకర్తల కృషి తో ఈరోజు 9 సీట్లు సాధించామన్నారు. గతంలో కూడా ఖమ్మం జిల్లా అంటే కాంగ్రెస్ జిల్లాగా పేరుందన్నారు. నియంతృత్వంనికి, అక్రమాలకు నిర్బంధాలు వ్యతిరేకంగా పనిచేసిన నా కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకోవడం నాభాధ్యత అన్నారు. భద్రాచలం రామయ్య సమస్యలు సి.యం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి అభివృద్ధికి కృషి చేస్తాన్నారు. రామాయణంలో ఖమ్మం జిల్లా పాత్ర తెలియకుండా మూరంగా వ్యవహరిస్తున్నారు. దేవాలయం పూర్తి కాకుండా ప్రతిష్ట చేస్తున్నారు చాలా బాధాకరం. పీఠాధిపతులు వద్దు అన్న మూరంగా స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం రామాలయం ఏర్పాటు చేస్తున్నరని విమర్శంచారు. మీరు ఆహ్వానిస్తే వెళ్ళాలా. మాకు ఎప్పుడు వెళ్ళాలి అనిపిస్తే అప్పుడు వెళ్ళతం. మీరు ఎవరు మాకు చెప్పడానికి అని ప్రశ్నించారు. 22 లేదా, ఫిబ్రవరి 15 రోజులలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందన్నారు. బిజెపి శ్రీరామున్ని ఎన్నికలకు వాడుకోవడం సిగ్గు చేటన్నారు.

# హౌసింగ్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వినతిపత్రం



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

గత కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లలో బాగంగా గృహ నిర్మాణ సంస్థ తొలగించిన వర్క్ ఇన్స్పెక్టర్ యూనియన్ నాయకులు గురువారం తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ ఈశ్వరయ్య, జేఏసి ప్రొఫెసర్ కోదండరామ్ లను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కోసం నియమించిన వర్క్ ఇన్స్పెక్టర్ లను తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కొంత మందిని డిప్యూటేషన్ లో వివిధ శాఖలలో సర్దుబాటు చేసి మిగిలిన సుమారు 1179 మందిని జీతాలకు బడ్జెట్ కేటాయింపులలో ఉండటం లేదని విధుల నుండి తొలగించారని అయితే ప్రస్తుతం వారి పరిస్థితి చాలా దీనంగా ఉందని కుటుంబ పోషణకు కూడా అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇందులో చాలా మందికి వయసు నిండి ఏ ఉద్యోగాలు రాక తీవ్ర మానసిక క్షోభ అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్ల లో బాగంగా పూర్తి అనుభవం ఉన్న గతంలో తొలగించిన వర్క్ ఇన్స్పెక్టర్ లను విధుల్లోకి తీసుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అధ్యక్షుడు ఎం కుమార్, ఆర్గనైజర్ సెక్రెటరీ కె దేవయ్యతో పాటు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహేష్, విజయ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కుప్పకూలిన గ్రీన్ఫీల్డ్ హైవే బ్రిడ్జి



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

వైరా సమీపంలోని సోమవారం గ్రామం వద్ద నిర్వహిస్తున్నటువంటి గ్రీన్ఫీల్డ్ హైవే బ్రిడ్జి మీద కాంక్రీట్ పోస్తుండగా ఒకసారిగా కుప్పకూలింది. ఆ కంపెనీలో పనిచేస్తున్న రోజువారి కూలీలకు స్వల్ప గాయాలు 108 ద్వారా ఆసుపత్రికి తరలింపు.

# బ్యాంక్ సిబ్బంది సన్మానం



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

కోఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ నందూరు మంజు షా కు ఈ సందర్భంగా బ్యాంక్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఆర్ చైతన్య ,బ్యాంకు సిబ్బంది హరీష్ కుమార్,లావణ్య, త్రివేణి ,నాగేశ్వరరావు, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ



టైమ్స్ అఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల,కళాశాలలో 2024-25 సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం వరకు, ప్రవేశాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను గురువారం నుంచి స్వీకరిస్తున్నట్లు తెలంగాణ మైనార్టీ పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ షబానా అన్సారీ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,5వ తరగతిలో 40 సీట్లు, ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని,7,8,9 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల కోరకు ప్రత్యక్షంగా పాఠశాలకు వచ్చి, పాఠశాల కార్యాలయంలో సర్టిఫికెట్లు ఇవ్వాలని అన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 40 సీట్లు, బైపీసీలో 40 సీట్లు ఉన్నాయని తెలిపారు. నారాణ్యమైన భోజనంతో పాటు ఉత్తమమైన విద్యను అందిస్తున్నామని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యను బోధించడం జరుగుతుందని అన్నారు. జనవరి 18 నుండి ఫిబ్రవరి 06 వరకు ఆసక్తి విద్యార్థులు వెంటనే ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# రెవెన్యూ పోలీసు శాఖ కను సన్నల్లో...

**మళ్లీ మొదటికి వచ్చిన అక్రమ ఇసుక రవాణా.**

టైమ్స్ అఫ్ వార్త - బిచ్కుంద

బిచ్కుంద మండలంలో అక్రమ ఇసుక రవాణా మళ్లీ మొదటికే వచ్చింది. గతంలో అక్రమ రవాణా జరుగుతుందని తెలుపడంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకుని బదిలీ చేశారు. కొత్తగా వచ్చిన ఆర్ఐ, తాసిల్దార్, మళ్లీ అక్రమ రవాణాకు తెరతీశారు. ట్రాక్టర్ల తో ఉసికె ఓ చోట డంపు చేసి, ఎటువంటి అనుమతులు లేకుండా, రాత్రి రెండు నుండి నాలుగు గంటల వరకు లారీలలో నింపి, జిల్లా కేంద్రం మరియు హైదరాబాదుకు తరలిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అక్రమ ఇసుక రవాణా ఆగుతుందని భావించిన నియోజకవర్గ ప్రజలు, రెవెన్యూ మరియు పోలీస్ శాఖ కనుసనల్లో జరుగుతుండడంతో నిరాశ చెందుతున్నారు. అక్రమ ఇసుక రవాణా కి అధికారులతో పాటు, కొంతమంది స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం తో నడుస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనితోకొందరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కి చెడ్డపేరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా కి సహకరిస్తున్న అధికారులపై జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు మరియు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# ప్రజలకు అవసరమైన కార్యక్రమాలను నిర్వహించాలి

**జిల్లా జడ్జి సునీత కుంచాల**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమాజంలో ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా జడ్జి సునీత కుంచాల సూచించారు. జూనియర్ ఛాంబర్ ఇందూర్ అధ్యక్షునిగా నియమితుడైన కే. మనోజ్ కుమార్ జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. సమాజం కోసం సేవలు అందించేందుకు ముందుకు రావడం పట్ల ఆయనను అభినందిస్తూ స్వచ్ఛంద సేవ కార్యక్రమాల్లో చురుకైన పాత్రను పోషించాలన్నారు. ప్రజలకు అవసరమైన కార్యక్రమాలను నిర్వహించినప్పుడే ప్రజల నుంచి తగిన ఆదరణ లభిస్తుందన్నారు. జే సి ఐ ఇందూర్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరఫున సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పురుషోత్తం గౌడ్ పాల్గొన్నారు.

# 18 సం.లు కలిగిన యువతి యువకులు ఓటుహక్కును కలిగి ఉండాలి



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును 18 ఏళ్ళునిండిన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 25న బూత్ స్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు ఓటర్ల అవగాహన కై వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పై గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఓటు ఎంతో విలువైనది, శక్తివంతమైనది, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆయుధం లాంటిదని 18 ఏళ్ళు నిండిన యువత వంద శాతం ఓటరుగా నమోదయ్యేలా చూడాలని అన్నారు. ఇందుకోసం ఈ నెల 20, 21 తేదీలలో జిల్లాలోని అన్ని ల్పోలింగ్ కేంద్రాలలో ఓటరు నమోదు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నామని, బూతు స్థాయి అధికారులు ఫారం 6,7,8 లతో ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉంటారని అన్నారు. ఓటరు నమోదుతో పాటు క్లైములు, అభ్యంతరాలకు దరఖాస్తులు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో లిటరసీ క్లబ్బుల ద్వారా ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదయ్యేలా చూడాలన్నారు. గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీలలో పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాలు యువ ఓటర్ల నమోదుకు, నిర్భయంగా ఓటు వేసేందుకు ప్రోత్సహించాలన్నారు. ఈ.వి.ఏం.లు, వివిఫ్యాట్ లపై గ్రామాలలో విస్తృతంగా అవగాహన కలిగించాలని, వృద్ధ ఓటర్ల అభిప్రాయాలను సేకరించాలన్నారు. ఓటు ప్రాముఖ్యతపై ఈ నెల 23 న డివిజన్ స్థాయిలో, 24 న జిల్లా స్థాయిలో విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించాలన్నారు. ఓటరు దినోత్సవం సందర్భంగా ఈ నెల 25 న జిల్లా కేంద్రంలో సీనియర్ ఓటర్లను సత్కరించాలని, కొత్తగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని చెప్పారు. విజేతలకు, నగదు ప్రోత్సాహకం, ప్రశంసాపత్రాలు అందజేస్తామన్నారు. అదేవిధంగా నూతనంగా ఓటరుగా నమోదయిన వారికి ఫోటో ఎపిక్ కార్డులు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో రంగోలి నిర్వహించి నేను తప్పక ఓటు వేస్తాను అని ఓటరు ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, స్వీప్ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి, డిపిఓ శ్రీనివాస్, జిల్లా యువజన క్రీడల అధికారి దామోదర్ రెడ్డి, విద్యాశాఖ, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, డిఆర్డిఓ నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు**

టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ

విశ్వనట సార్వభౌమ నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని పలువురు ప్రముఖులు ఎన్టీ రామారావు కు ఘనంగా నివాళులర్పించారు. గురువారం చంద్రుగొండ మండల కేంద్రంలో టిడిపి ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, సామాజిక కార్యకర్తలు, పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రధాన సెంటర్ లో పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... నందమూరి తారక రామారావు సినీ పరిశ్రమలో రాణిస్తూ ప్రజల మన్నలను పొందారన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తీర్చాలనే ఉద్దేశంతో రాజకీయ అరంగేట్రం చేసి తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. పార్టీ స్థాపించిన అతి తక్కువ సమయంలోనే ముఖ్యమంత్రిగా ఆయన ఎన్నికయ్యారు. తదనంతరం రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేసి రాష్ట్ర ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేశారన్నారు. ముఖ్యంగా పట్వారి వ్యవస్థను తీసివేసి మండలాల వ్యవస్థను తీసుకొచ్చిన ఏకైక నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, కొదుమూరి సత్యనారాయణ, చాపలమడుగు వెంకటేశ్వర్లు, ఎంపీపీ బానోత్ పార్వతి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు), కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, ఉప్పతల ఏడుకొండలు, బానోత్ రాముడు, చాపలమడుగు ప్రసాద్ , అబ్బాస్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచలోనందమూరి తారకరామారావు వర్ధంతి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నందమూరి తారకరామారావు గ28వ వర్ధంతి వేడుకలను ఏటుకూరి రవి ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలు మరియు తెలుగుదేశం కార్యకర్తల మరియు ఎన్టీఆర్ అభిమానులు సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగినది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
19-01-2024


# మైనారిటీ బాలికల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి



టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ

పాల్వంచ పట్టణంలో గల మైనారిటీ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మీషన్లకు ధరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ బిపాషా గురువారం నాడు ఒక ప్రకటనలో కోరారు. ఈ యొక్క కళాశాలలో కార్పోరేట్ కు దీటుగా అత్యుత్తమమైన ఫలితాలను అందిస్తూ, అనుబవజ్ఞులైన అధ్యాపక బృందంతో ఇంటర్ మీడియట్ నాణ్యమైన విద్యతో పాటు, ఎంసెట్, నీట్, జేఈఈ మేయిన్స్, ఐఐటి తదితర ప్రవేశాలకు ఉచిత కోచింగ్ తో పాటు మెటీరియల్ కూడా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి, బైపిసి లలో 80 సీట్లకు గాను 60 ముస్లింలకు, 10 బీసీలకు, 4 ఎస్సీలకు, 4 ఎస్టీలకు, మరియు 2 సీట్లు ఓసీలకు అందుబాటులో ఉంటాయన్నారు. ఆసక్తి గల తల్లిదండ్రులు అడ్మీషన్ ల కొరకు ఫిబ్రవరి 6 తేదీ లోపు కిన్నెరసాని రోడ్ నందు గల మైనారిటి గురుకుల కళాశాల పనిదినాలలో సంప్రదించాలని, ఇట్టి అవకాశాన్ని అన్ని వర్గాల బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కొరకు 8919403948, 9581786989, అనే నెంబర్లలో సంప్రదించాలన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుదవారం కలెక్టర్ క్యాంపు ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విద్యా సంస్థలో జరిగే అభివృద్ధి పనులను అయన సమీక్షించారు. టాయిలెట్ బ్లాకుల మిగులు పనులు వెంటనే పూర్తి చేసి, అందుబాటులోకి తేవాలన్నారు.ఆర్ఎంఎస్ఏ క్రింద చేపట్టిన డైనింగ్ హాల్, తరగతి గదుల నిర్మాణం చేపట్టాలన్నారు.నిర్మాణం పూర్తి కానందుకు కారణాలు అడిగి తెలుసుకున్నారు.మిగులు పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, సి.పి.ఓ. శ్రీనివాస్, డి.ఐ.ఈ.ఓ.రవిబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగశేషు, డి.ఇ, ఎ.ఇ లు తదితరులు ఉన్నారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా అధికారుల పనితీరు ఉండాలి

**- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**- పెండింగ్ పనులను త్వరితగతిన వేగంతో పూర్తి చేయాలి**

**- అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ**



టైమ్స్ అఫ్ వార్త చంద్రుగొండ

కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారుల పనితీరు మరింతగా మెరుగుపడాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బానోత్ పార్వతి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని అన్ని శాఖల అధికారులతో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి పనులకు ఎక్కడ ఆటంకం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ఆర్డబ్ల్యూఎస్ , మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసుకుంటూ గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. వచ్చే వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి లభ్యత పై దృష్టి సారించి. అవసరమైతే కొత్త బోర్లు ఏర్పాటుకు నివేదికలు తయారుచేసి పంపాలన్నారు. అలాగే విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో చాలా చోట్ల స్తంభాలు లేక విద్యుత్ వైర్లు కింద వేలాడుతూ కనిపిస్తున్నాయన్నారు. దీని ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని స్తంభాల కొరత ఎక్కడ ఉందో తనకు ఎస్టిమేషన్ వేసి పంపించాలన్నారు. ఆర్ అండ్ బి, పి ఆర్ శాఖ, అధికారులు గ్రామాల్లో ఉన్న బీటీ, సీసీ, రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి. గోతులను పూడ్చాలన్నారు అలాగే రోడ్డుకి ఇరువైపులా ఎడ్జిలు కనబడకుండా మట్టి పోయాలన్నారు. హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు, వైద్య సిబ్బంది గ్రామాల్లో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్లారు. ఆస్పత్రిలో రెగ్యులర్ స్టాఫ్ నర్సును నియమించాలని, సిబ్బందికి మీటింగ్ హాలు, ఇటీవల ఆసుపత్రిలో చాట్ చేయకపోవడం వల్ల ఆసుపత్రిలో వైరింగ్ మొత్తం పూర్తిగా కాలిపోయిందన్నారు. దీంతో రక్త పరీక్షలు, ల్యాబ్, తదితర కార్యక్రమాలు చేయడం ఇబ్బందిగా మారిందన్నారు . అన్నిటినీ సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. అలాగే మండలంలో అనేక శాఖలో చేపట్టిన అభివృద్ధి పనులు , అలాగే టెండర్ పూర్తి చేసుకున్న పనులను త్వరితగతిన వేగంతో పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఎం శ్రీనివాస్, ఎంపీడీవో జి రేవతి, జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# అనదనాలకు అండగా కేఆర్ కే, సన్ షైన్ చారిటేబుల్ ట్రస్ట్ నో ఆధ్వర్యంలో సహాయం




టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కే ఆర్ కె సన్ షైన్ చారిత్రబులు ట్రస్ట్ నో హంగ్రీ చైల్డ్ ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మఫ్ కాళీలుళ్ళ కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 21 వ వార్డులో బీడీ కాలనిలో ప్రతి రోజు అనాధ రెండు సం.లు నుండి 12 సం ల పిల్లలకు మంచి పోషక ఆహార లోపాన్ని నివరించుటకు, న్యూట్రిషన్, మిల్లట్ ఆహారం ఇవ్వడం జరుగుతుంది. గత 6నెలలు పూర్తి అయిన సందర్భంగా విద్యార్థులకు అన్నం ప్లేట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కామారెడ్డి తహసిల్దార్ జనార్ధన్, ఎస్సై ఇంద్రసేనారెడ్డి కేక్ కట్ చేసి 68 మంది చిన్నపిల్లలకు అన్నం ప్లేట్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ కెఆర్ కె సన్ షైన్ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఆరు నెలలుగా చిన్నపిల్లలకు తన సొంత ఖర్చులతో మంచి ఆహారాన్ని అందించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సంతోష్, న్యాయవాది అన్సర్ అలీ, మహమ్మద్ ఖలీమ్, అంగన్వాడి టీచర్స్, బీడీ కాలనీ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు

**- ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకున్న పోలీసులు**

**8 కేజీల గంజాయి స్వాధీనం**



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

నిషేధిత గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుంచి 8 కిలోల 15 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ మాట్లాడుతూ... జూలూరుపాడు ఎస్ఐ పురుషోత్తం తన సిబ్బంది ఆదినారాయణ, శివశంకర్, రాంబాబు, చంద్రుగొండ పెట్రోల్ బంక్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై కొత్తగూడెం నుంచి ఎర్రగుంట వైపు వెళుతుండగా. వారిని ఆపి తనకి చేయగా వారి వద్ద నుంచి 8 కిలోల 15 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పులివెందులకు చెందిన గణేష్, చిత్తూరుకు చెందిన సంతోష్ లను విచారించగా సీలేరు నుంచి చిత్తూరుకు తీసుకువెళ్తున్నట్లు తెలిపారు అన్నారు. వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న గంజాయి విలువా రూ, 1,60,000 ఉంటుందన్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి కొత్తగూడెం కోర్టుకు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు ఎస్సై పురుషోత్తం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల పరిరక్షణ

**ఖానాపురం లకారం బండ్ వద్ద సర్వే నెంబర్ 94 లో 4.08 ఎకరాల**

**12 కోట్ల రూపాయల విలువైన స్థలం స్వాదీనం**

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ప్రభుత్వ స్థలాల పరిరక్షణ దిశగా జిల్లా యంత్రాంగం ద్వారా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ప్రభుత్వ స్థలాలుగా రికార్డుల్లో ఉన్న స్థలాల ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు. నగరంలోని ఖానాపురం లకారం బండ్ వద్ద సర్వే నెంబర్ 94 లో 4.08 ఎకరాల స్థలాన్ని జిల్లా ఉద్యానవన శాఖకు కార్యాలయ భవనం, రైతు శిక్షణా కేంద్ర ఏర్పాటు నిమిత్తం 2009 సంవత్సరంలో కేటాయించుట జరిగిందని, అట్టి స్థలాన్ని ఉద్యానవన శాఖ వారు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా ఖాళీగా ఉంచడం జరిగిందని ఆయన తెలిపారు. ఇట్టి స్థలాన్ని ఆక్రమించుకొని బి. వీరారెడ్డి, రాంరెడ్డి అనే ఇద్దరు నిర్మించిన షెడ్డులను తొలగించి, ప్రభుత్వంచే స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. సుమారు 12 కోట్ల రూపాయల ఇట్టి విలువైన ప్రభుత్వ స్థలం రక్షణ చర్యలు రెవిన్యూ, మునిసిపల్ శాఖల ద్వారా చేపట్టుట జరిగిందన్నారు. ఇట్టి స్థలాలకి ఫెన్సింగ్ ఏర్పాటు, ప్రభుత్వ భూమిగా సూచిస్తూ బోర్డుల ఏర్పాటు, సిసి కెమెరాల ఏర్పాటు చేసినట్లు, ఇకముందు ఎలాంటి నిర్మాణాలు, ఆక్రమణలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టుట జరిగిందని కలెక్టర్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూముల ఆక్రమణలను ఉపేక్షించేది లేదని, సమగ్ర పరిశీలన చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# దేవునిపల్లి గ్రామ చావిడి ,అంగన్ వాడీ కేంద్రాలలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

దేవునిపల్లి గ్రామ చావిడి అంగన్వాడి కేంద్రాల్లో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ లోని మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా సెల్ఫ్ హెల్ఫ్ గ్రూప్ మెంబెర్స్, అంగన్వాడీ బెన్ఫిసిషరీస్ చిల్డ్ ఎడ్యుకేషన్, హెల్త్, విమెన్ ఎంపవర్మెంట్, జెండర్ ఈక్వాలిటీ, పీసీ, పీన్ డీ టీ, బాల్యవివాహాలు, చిల్డ్ వెల్ఫేర్ కమిటీ, పొక్స్ యాక్ట్, డీవీ యాక్ట్, సఖి సర్వీసెస్, మహిల వైద్య శిబిరాల గురించి, స్కిల్ల్ డెవలప్మెంట్, బి బి బి పి స్కీమ్స్, అవగహన ఈ కార్యక్రమంలో మహిల సాదికారథ, కెంద్ర సిబ్బందీ శారదా, తులసి, సుపెర్ వైసొర్ పద్మ, అంగన్ వాడీ టీచరు పద్మ, మంగ, అనసూయ, ఆర్పి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# బాల రాముడు ప్రాణ ప్రతిష్ట రోజు సెలవు దినం ప్రకటించాలి

**అయోధ్యలో జరిగే కార్యక్రమాలు ప్రజలందరూ**

**వీరీక్షించేలా అవకాశం కలగాలి**

**బిజెపి మండల అధ్యక్షులు భోగి కృష్ణయ్య**

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ



22న సోమవారం అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామాలయంలో బాలరాముడు విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగునున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 22వ తేదీని సెలవు దినంగా ప్రకటించాలని బిజెపి మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య కోరారు. గురువారం బోగీ కృష్ణయ్య ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా ఎదురుచూస్తున్న హిందువుల ఆరాధ్యదయమైన శ్రీరాముడి అయోధ్యలో నిర్మించిన ఆలయం లో విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఉన్నందున హిందువుల ఆ రోజున పూజా కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు అక్కడి కార్యక్రమాన్ని భక్తులు ప్రత్యేకంగా వీక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం సోషల్ మీడియా, టీవీ మాధ్యమాల్లో ప్రత్యేక ప్రసారం నిర్వహించబోతుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం 22వ తేదీని సెలవుదినంగా ప్రకటించాలని కోరారు.

# 22న పాఠశాలలకు సెలవు ప్రకటించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం

**తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు..**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జనవరి 22న జిల్లా లోని అన్ని పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు , సమిష్టిగా పాల్గొంటున్న సంధర్భంగా ఆ రోజు అన్ని పాఠశాలల కు ఆ రొజు సెలవు మంజూరీ చేయాలనీ కామారెడ్డిజిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ కి గురువారం తన క్యాంపు కాలంలో వినతి పత్రం సమర్పించి న తపాస్ ఉపాధ్యాయ సంఘం కామారెడ్డి జిల్లా శాఖముఖ్య ప్రతినిధులు,నాయకులు.

# ఆటోడ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపెట్టాలి

**సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఐడిపిఎల్ నుండి గండిమైసమ్మ వైపు నడిపించే ఆటో డ్రైవర్ల సమావేశం నేడు ఐడీపీఎల్ ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన మహిళల కు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లకు గతంతో పోలిస్తే ప్రయాణికులు తగ్గారని దానితో ఆటో డ్రైవర్లు నెల వారిగా కట్టాల్సిన డబ్బులు కట్టలేక పోతున్నారని కావున కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఒక ప్రత్యామ్నాయ ఆర్థిక వనరులు చేకూరేలా పథకాన్ని ప్రవేశ పెట్టాలని కోరారు. అదే విధంగా ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లైసెన్సు జారీ చెయ్యాలని,ట్రాఫిక్ వారి చాలన్లు తగ్గించాలని, ఇన్సూరెన్స్ ప్రీమియం , టాక్స్ లను తగ్గించాలని కోరారు.పై డిమాండ్లతో రానున్న రోజుల్లో ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యలు పరిష్కరమయ్యేలా చూస్తామని దానికి డ్రైవర్లు కూడా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఆటో యూనియన్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం అనేక పోరాటాలు నిర్వహించామని ఇప్పుడు కూడా అదే తరహాలో పోరాటాలు సాగించి కార్మిక రాజ్యం స్థాపించుకుందామని దానికి సీపీఐ ఏఐటీయూసీ ఎల్లవేళలా పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. జనవరి 26 న ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం నిర్వహించుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు కుమార్, రాజు, గౌస్, ఎల్లస్వామి, శివ, బాలచందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (19-01-24)fff_times of varha main (13-2).qxd 1/19/2024 5:59 AM Page 7



## తెలుగు జాతి కీర్తిని ప్రపంచం నలుమూల చాటిన నందమూరి తారక రామారావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళీలు అర్పించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సిర్పూర్ కగజ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రావి శ్రీనివాస్... నేడు టీడీపీ వ్యవస్థాపకుడు,దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మియపూర్ డివిజన్ పరిధిలోని మియపూర్ మెట్రో డిపో రోడ్డులోని త్రివేణి సర్కిల్ హుడా మయూరి నగర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు,అనంతరం సాయి బాబా ఆలయం వద్ద ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగు భాషకు,తెలుగు వారికి ఓ గుర్తింపు తీసుకొచ్చిన మహానాయకుడు ఎన్టీఆర్ అని,నటుడిగా ప్రస్థానం మొదలుపెట్టి టాప్ హీరోగా తెలుగు సినీ పరిశ్రమను ఏలి అనంతరం ప్రజలకోసం రాజకీయాల్లోకి వచ్చి వారి సమస్యలు తెలుసుకొని సీఎంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించి ఎంతోమందికి దైవంలా నిలిచారు,ఆయన మరణించి కొన్ని సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికి ఆయన్ని తలుచుకుంటున్నామంటే ఆయన సాధించిన విజయాలు,చేసిన మంచి పనులు అలాంటివి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో నాయకులు కూన సత్యం గౌడ్,నాగేశ్వరరావు,కావూరి ప్రసాద్, మనెపల్లి సాంబశివరావు,ఇలియస్ షరీఫ్,వీరేందర్ గౌడ్,ప్రతాప్ రెడ్డి,నడిమిట్టి కృష్ణ,బాష్పక యాదగిరి, కొడాలి శ్రీధర్,మయూరి నగర్ అధ్యక్షులు నారాయణ రావు,కావూరి మధు, వాసు, కిషోర్, రాజేంద్ర ప్రసాద్,కిషోర్, అమర్, స్వరూప్, తిరుపతి, గోపాల్, ప్రభాకర్, వెంకన్న, సాయియాదవ్, వంశీకృష్ణ, రమేష్, రవి కుమర్, శివాజీ, నరేందర్ ముదిరాజ్, పూర్ణ కలపల,ప్రేమ,పరుచూరి వెంకటేశ్వర రావు,సుబ్రహ్మణ్యేశ్వర్ రావు,రాజేష్ దేవినేని,పాలడుగు ప్రసాద్,రాజేష్,వాసు,శ్రీనివాస్,హేమాద్రి నాయుడు,శివ,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జోనల్ కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్ , షేరి సతీష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి జోనల్ కమిషనర్ గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన అభిలాష అభినవ్ ఐ.ఏ.ఎస్ ను కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు షేరి సతీష్ రెడ్డి, జోనల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేచేయారు. ఈ సందర్భంగా బండి రమేష్ కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు సమస్యలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఎన్ టిఆర్ 28వ వర్ధంతి.. ఘన నివాళులర్పించిన బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి పురస్కరించుకొని మోతి నగర్ రోడ్డులోని రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, మూసాపేట్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేంద్ర రావు, డివిజన్ ప్రెసిడెంట్ సతీష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, రాజు, సుధాకర్, కల్పన గారు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో సదరం శిబిరం సక్సెస్

### 95 మంది దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం దివ్యాంగుల సదరం శిబిరం నిర్వహించామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 99 మంది దివ్యాంగులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ, 95 మంది ఈ సదరం శిబిరంలో పాల్గొనగా, వారికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించామని అన్నారు. అర్హులైన దివ్యాంగుల అందరికీ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం నుండి సర్టిఫికెట్లను అందజేయనున్నట్లు డిఆర్ డిఎ పెన్షన్ విభాగం అధికారులు పేర్కొన్నారు. ఈ సదరం శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్ చందునాయక్, ఫిజియోథెరపిస్టు డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ వేణు, డాక్టర్ భరత్, సైకాలజిస్ట్ డాక్టర్ వీరయ్య, డి.ఆర్.డి.ఏ. సదరం విభాగం అధికారులు రవి, కిరణ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారని సూపరింటెండెంట్ నరసింహాస్వామి తెలిపారు.

# దేశ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అయోధ్య రామ మందిర నిర్మాణం

**అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్టను ప్రతిపక్షాలు రాజకీయం చేయటం సమంజసం కాదు.**

**కాంగ్రెస్ టిఆర్ఎస్ కమ్యూనిస్టు రాజకీయంగా ఏకాకులు.**

**వారి మాటలను దేశ ప్రజలు నమ్మరు**

**విగ్రహ ప్రతిష్ట నాడు ఇంటింటా రామ జ్యోతిని ప్రజలు వెలిగించాలి**

**ఎన్ వి యస్ యస్ ప్రభాకర్**

**భువనగిరి పార్లమెంట్ బిజెపి ఇంచార్జ్**




టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

దేశ ప్రజల ఆత్మగౌరానికి ప్రతీక వైద్యలో నిర్మిస్తున్న రామ మందిర నిర్మాణమని, ఈ బృహత్తర భగవంతుడి కార్యక్రమాన్ని భారత దేశ ప్రజల మనోభావాలను కించపరిచే విధంగా కాంగ్రెస్, టిఆర్ఎస్, కమ్యూనిస్టులు వ్యవహరిస్తున్నాయని భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు ఇచ్చిన పిలుపుమేరకు ఉదయం బ్రహ్మం గారి గుడి ప్రాంగణంలో ఉన్న రామ మందిర పరిసరాలను పార్టీ నాయకులు శుభ్రపరిచారు. అనంతరం ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక విస్తృత నాయకుల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ మాట్లాడుతూ జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో బూత్ స్థాయి నుండి కార్యకర్తలను నాయకులను మమేకం చేస్తూ పార్టీ సూచించిన అభ్యర్థి విజయం కోసం కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. బిజెపి నాయకులు సంతోష్టికర నిర్ణయాలతో ముందుకు సాగాలని కోరారు. అయోధ్యలో నిర్మిస్తున్న బాల రాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రతి ఇంట్లో రామ జ్యోతిని వెలిగించాలని కోరారు. దేశంలో కొన్ని రాజకీయ పార్టీలు బాల రాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని రాజకీయం చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. సంతుష్టికర విధానాలతో ముందుకు పోయే భారతీయ జనతా పార్టీ దేశ ప్రజల స్వాభిమానాన్ని ఆత్మగౌరవ ప్రతీకగా అయోధ్యలో రామ మందిరం నిర్మాణం పూర్తి చేసుకోబోతుందని ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలు సహాయ సహకారాలు అందించాల్సింది పోయి రాజకీయ విమర్శలను గుప్పిస్తుందని ఆయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ, ఉభయ కమ్యూనిస్టు పార్టీలో రామ జన్మభూమి నాటినుండి నేటి వరకు వ్యతిరేకిస్తున్న వారని ఆయన తెలిపారు రాజకీయంగా వేరు ఏకాకులై, వీరితోపాటు మరికొందరితో వేదిక ఏర్పాటు చేసుకొని విమర్శించడం సహేతుకం కాదని మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. వీరేందర్ ఇప్పటికైనా భారత దేశ ప్రజల మనోభావాలను గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. కేవలం రాజకీయంగా లబ్ధి పొందేందుకు కొన్ని వర్గాల మనోభావాలను తృప్తి పరిచేందుకు వీరు వ్యవహరించడం సబబు కాదని హెచ్చరించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఇంటింటా దీపోత్సవం నిర్వహించాలని కోరారు. ఎన్నికల సమయంలో సమీపుస్తున్న తరుణాన క్యాడర్ నూతన ఓటర్ల నమోదు, పట్టబదుల హెూటల్ నమోదు వికాస్ యాత్ర నిర్వహించి ప్రధాని నరేంద్ర మోడీ మూడవసారి గెలుచు గెలిచేందుకు మేధావులతో సదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. బూత్ స్వశక్తి కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, ఆయా అసెంబ్లీలో ఇన్చార్జిలు ఆరుట్ల దశమంత్ రెడ్డి, పడాల శ్రీనివాస్ చలమల్ల కృష్ణారెడ్డి, దాసరి మల్లేశం, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని పదాధికారులు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇన్చార్జిలో ప్రభారీలు కార్యవర్గ సభ్యులు వివిధ మోర్చాల రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు విస్తారకులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆలోచనా వేదిక అధ్యక్షులుగా విద్య వెంకట్ నియామకం..

### హర్షం వ్యక్తం చేసిన సీనియర్ జర్నలిస్ట్ విద్య వెంకట్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



సమాజానికి సేవలు అందించాలన్న సదుద్దేశంతో 1976 లో ప్రజా ఆలోచన వేదిక స్థాపించడం జరిగింది. ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గా ఉన్న నేను ప్రజల్లో సామాజిక స్పృహను పెంపొందించేందుకు కృషి చేస్తూ సమాజంలో నెలకొన్న అసమానతలు రూపుమాపడానికి కృషి చేయడం జరుగుతుంది. రాజ్యాంగానికి లోబడి చట్ట ప్రకారం కార్యక్రమాలు చేస్తూ ప్రజా ఆలోచన వేదిక నాలుగున్నర దశాబ్దాలుగా ప్రజల పక్షాన నిలబడింది. నీతి నిజాయితీ ధర్మం ను కాపాడేందుకు నిరంతరం సేవలందిస్తుంది ప్రజాలోచని వేదిక. బాధ్యత గల వ్యక్తులను గౌరవిస్తూ మున్సిపల్ కార్మికుల నుండి సమాజానికి సేవలందిస్తూ ప్రజా సమస్యల పట్ల ఆదర్శ సమాజం కోసం పనిచేసే జర్నలిస్టులను సన్మానం చేసింది. ప్రజలకు సేవలు అందించే రాజకీయ నాయకులను ప్రోత్సహిస్తూ పౌరుల్లో బాధ్యత పెంచేందుకు కృషి చేస్తూ అధికారుల్లో జవాబుదారితనం పెంచేందుకు కృషి చేస్తుంది ప్రజా ఆలోచన వేదిక. వయోభారం వల్ల ప్రజాలోచన వేదిక సక్రమంగా కార్యక్రమాలు నిర్వహించలేకపోతున్నాను. విద్య వెంకట్ (సీనియర్ జర్నలిస్టు)ను ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులుగా నియమించడం జరిగింది. భవిష్యత్తు ప్రజా ఆలోచన వేదిక కార్యక్రమాలు విద్య వెంకట్ నిర్వహిస్తారు. ఉప్పల గోపాలరావు (ఉ .గో.రా ) ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు...

## పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలి

### ప్రజా సమస్యల పరిష్కారం కోసం నవభూమి పత్రిక కృషి చేయాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు..


టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



వివేకానందనగర్ లోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు గృహంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు చేతులుమీదుగా నవభూమి పత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ నవభూమి పత్రిక ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా , నవతరానికి ఆదర్శంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నవభూమి పత్రిక కృషి చేయాలని యాజమాన్యాన్ని కోరారు. నియోజకవర్గ వార్తలను ప్రజలకు అందించడంలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నవభూమి పత్రిక ఇంచార్జీ సీనియర్ జర్నలిస్ట్ భూమి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, దయాసాగర్, యాకన్న, కొండల్ రెడ్డి, రాము, రాజు, తిరుపతి రావు, కే వినోద్, దుర్గాప్రసాద్ రావు, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలు దైవంగా కొలిచే మహెూన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు

### అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం గౌరవ అధ్యక్షులు ఈగ మల్లేశం





టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

తెలుగు ప్రజలు దైవంగా కొలిచే మహెూన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం గౌరవ అధ్యక్షులు ఈగ మల్లేశం అన్నారు. దివంగత నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా హన్మకొండ బాలసముద్రంలోని ఎన్టీఆర్ ప్రాంగణంలో అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం గౌరవ అధ్యక్షులు ఈగ మల్లేశం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ నందమూరి తారక రామారావు నిరంతరం పేద ప్రజల కొరకు, అట్టడుగునున్న ప్రజానీకం కొరకు, తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు పాటుపడిన మహా వ్యక్తి అని తెలిపారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు, అట్టడుగు ప్రజానికం మనుగడ తోటి ప్రజాస్వామ్య బద్దంగా, రాజ్యాంగ బద్దంగా మీకు రావాలసిన వాటా, ఉద్యోగాలు, ఆర్థిక వనరులు, చేతి వృత్తులు, వైద్య, విద్య రంగాలలో, రైతు సంక్షేమం గానీ మీరు అన్ని రంగాలలో ఎదిగినప్పుడు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని చాలా సందర్భాలలో ఎన్.టి. రామారావు మాట్లాడిన తీరు ఇప్పటికీ మరిచిపోలేనిదని గుర్తు చేశారు. ప్రజలతో ఎన్నికైన ప్రభుత్వాలు, ఎన్నికైన ఎమ్మెల్యేలు, మంత్రులు పేదోడికీ పట్టేడన్నం, కూడు, గుడ్డ, నీడ అందించినప్పుడు నిజమైన ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టగలదని అన్నారు. ఎన్.టి. రామారావు ఏదైన పేదవాడిని దృష్టిలో పెట్టుకొని, తెలుగువాడికి ప్రత్యేక స్థానం కల్పించాలని తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 నెలలలోనే అధికారంలోకి వచ్చిన ఘనతను రాజకీయ నాయకులు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. నాడు ప్రవేశ పెట్టిన అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు ఎన్టీఆర్ ను స్ఫూర్తిగా తీసుకొని నేటి పాలకులు అవలంభిస్తే పేదోడికి పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందని అన్నారు. ఎన్ని సంవత్సరాలు అయినా తెలుగు వాడి గుండెలో ఉండే మహెూన్నత వ్యక్తి ఎన్.టి. రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు పిఏసిఎస్ ఛైర్మన్ కాసం లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆరె సుదర్శన్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన సంపత్ యాదవ్, సీనియర్ రాజకీయ నాయకులు సిలివేరు కుమారస్వామి, కరిమిల్ల సంపత్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోనుగోటి రామారావు, అన్నమనేని దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని రైల్వే స్టేషన్ కన్సల్టెట్వ్ కమిటీ నియమాకం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని రైల్వే స్టేషన్ కన్సల్టెన్టివ్ కమిటీ సభ్యులుగా బిజెపికి చెందిన మండల నాయకులు ఆలస్యం వీర ప్రసాద్, కొండా గోపి, తోటుకూరి పానకాల రావు, ఆవులూరి శ్రీనివాసరెడ్డి, నాగ చారి నియమిస్తూ సికింద్రాబాద్ రైల్వే డివిజన్ ఉత్తర్వులను జారీ చేసింది. మాట్లాడుతూ రైల్వే స్టేషన్ లో ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకునే విధంగా ప్రయాణికులు అవగాహన కల్పించినట్టు తెలిపారు. అలాగే రైల్వే స్టేషన్ అభివృద్ధికి ప్రయాణికులకు ఇంకా కల్పించాల్సిన సదుపాయాలను గుర్తించి రైల్వే ఉన్నత అధికారులకు నివేదించ నున్నట్లు తెలిపారు. రైల్వే స్టేషన్ కన్సల్టెంట్టివ్ కమిటీ సభ్యులుగా తమ నియమకానికి కృషి చేసిన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 19-01-2024



# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లాప్రతినిధి:



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలను గురువారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియో జక ఇంచార్జి చాడ మరియా సురేఖ మాట్లాడుతూ బడుగులకు రాజకీయ అవకాశాలు ఇచ్చిన సమసమాజ వాది, మహిళలకు సమాన హక్కులు కల్పించిన అభ్యుద యవాది, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని చాటిచెప్పిన మహనీయుడు అని కొనియా డారు. నటుడిగా కళామాతల్లికి సేవలు అందించిన ఎన్టీఆర్ తన పాలనలో ప్రజలకు సరికొత్త సంక్షేమ పథకాలు అమలు చేసి, పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని, తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు అని అన్నారు.

# వివాహిత మహిళ అదృశ్యం



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నాదపల్లి గ్రామానికి చెందిన వివాహిత మహిళా ఎస్.కె.మహబూబి(22) తన తల్లితండ్రులతో కలిసి, ఐనవోలు జాతరలో రింగుల దుకాణం పెట్టుటకు వచ్చి, తేదీ 17-01-2024 ఉదయం 8గంటల నుండి ఐనవోలు జాతర నుండి కనపడుటలేదని ఐనవోలు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. కావున ఆమె ఆచూకీ తెలిసిన వారు ఐనవోలు పోలీస్ స్టేషన్ 8712685030, ఎస్సై 8712685244 నెంబర్లకు సమాచారం అందించాలని ఎస్సై అనిల్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై అవగాహన



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ బ్రాంచ్ ఎస్ బిఐ బ్యాంకు అద్వర్యంలో గురువారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అవగాహన కార్యక్రమానికి వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్, ఎస్సై ప్రవీణ్ కుమార్ లు ముఖ్య అతిధులుగా హాజరై, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, కార్యకర్తలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం సర్వరోగ నివారిణి



ధ్యాన రత్న కాటేపల్లి శైలజ





టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అని ధ్యాన రత్న కాటేపల్లి శైలజ ఒక ప్రకటన తెలిపారు. మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం అందనాలపాడు గ్రామంలో వేముల జయ శ్రీహరి రావు నిర్వహణలో పిరమిడ్ ని ధ్యాన గాన తుంబుర ధ్యానరత్న పిప్పిళ్ళ ప్రసాద్ చే జనవరి 13న గొప్పగా ప్రారంభం జరగడం చాలా ఆనందంగా ఉందన్నారు. ధ్యానం చేయదలుచుకునేవారు పిరిమిడ్ కేంద్రానికి వచ్చి ధ్యానం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా పిరమిడ్ లో ధ్యానం చేయుట వల్లన కలిగే లాభాల గురించి వివరించారు. పిరమిడ్ లో ధ్యానం చేసే వారికి అద్భుత ఫలితాలు ఇస్తుందని అన్నారు. పిరమిడ్ లో ధ్యానం చేస్తే మూడు రేట్లు శక్తి వస్తుందని ప్రకృతి సహజంగా ఉండే విశ్వమయ ప్రాణశక్తి పిరమిడ్ ఆకారంలో ఎక్కువగా ఉంటుందని చెప్పారు. పిరమిడ్ ఎంత ఎక్కువగా ఉపయోగించుకుంటే అంత మంచి ఆరోగ్యం మనకు లభిస్తుందని అన్నారు. (ఇస్రో) విస్తృతంగా పిరిమిడ్ ల పైన రిసెర్చ్ జరుపుతున్నారని కావున అతి త్వరలో భూప్రపంచం అంతట పిరమిడ్ లు రాబోతున్నాయని తెలిపారు. ధ్యానం చేయడం వలన ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, సంకల్పశక్తి, ఆత్మవిశ్వాసం, మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరో గ్యం, శరీరంలో నాడీ మండల శుద్ధి జరిగి బిపి, షుగర్, తలనొప్పి, థైరాయిడ్, గుండె నొప్పి నుండి క్యాన్సర్ వరకు అన్ని అనారోగ్యాలు తొలగించే శక్తి ధ్యానంలో ఉన్నది అని అన్నారు. అందనాలపాడు గ్రామంలో నిర్మించిన పిరమిడ్ కేంద్రంలో గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ఉన్న ప్రజలు వచ్చి ధ్యానం చేసి ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు.

చైర్మన్ వెన్ రెడ్డి రాజు జన్మదినం సందర్భంగా

# సుర్కంటి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ

టైమ్స్ఆఫ్ వార్త - యాదాద్రి



చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుర్కంటి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్ పురపాలక పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు చైర్మన్ తనయుడు వెన్ రెడ్డి శివ చేతుల మీదగా రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుర్కంటి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు జన్మదిన వేడుకలను సంతోషమన్నారు. ఆయన సుఖ సంతోషాలతో ఎన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలన్నారు. మునుముందు ప్రజా ప్రతినిధిగా ఉన్నతమైన పదవులను భవిష్యత్తులో పొందాలని ఆయన ఆకాంక్షించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయ సహకారాలతో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఎన్నో చేపట్టి రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతారన్న ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి సైదులు గౌడ్, చింతల సాయిలు మల్కాపురం నరసింహ, శామకూర రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ జిల్లాకు హెలిప్యాడ్ ఏర్పాటు లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)..

మంత్రి జ్యోతిరాధిత్య మాట్లాడుతూ.. ముంబయి, ఢిల్లీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. దేశంలో మరిన్ని గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు నిర్మించాల్సి ఉందన్నారు. దేశంలో 15 శాతం మహిళలు పైలట్లు, కెప్టెన్లుగా ఉన్నారని.. ఇది ప్రపంచంలోనే అధికమన్నారు. ఇటీవల డ్రోన్లకు ఎంతో డిమాండ్ పెరిగిందన్నారు. ఈ రంగంలోనూ డ్రోన్ మహిళ పైలట్లను తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇటీవల ఇండిగో, ఎయిర్‌ఇండియా, ఆకాశ ఎయిర్‌లైన్స్ పెద్ద మొత్తంలో బోయింగ్, ఎయిర్‌బస్ కంపెనీలకు విమానాలను ఆర్డర్ ఇచ్చాయన్నారు. గతేడాది 2023లో 15.3 కోట్లుగా నమోదయిన దేశీయ విమానయాన ప్రయాణికుల సంఖ్య.. 2030 నాటికి 30 కోట్లకు చేరుకుంటుందని మంత్రి జ్యోతిరాధిత్య అంచనా వేశారు. విమాన ప్రయాణికుల పరంగా ప్రపంచంలోనే భారత్ మూడో స్థానంలో ఉందన్నారు. సాధారణ పౌరుడికి కూడా విమాన ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందన్నారు. ఆ దిశగా సరలీకరిస్తున్నామని చెప్పారు. పౌర విమానయాన రంగంలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ప్రయాణికుల పెరుగుదలకు తగినట్లుగా తగిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ రంగంలో గడిచిన పదేళ్లలో ఎంతో ప్రగతి సాధించామన్నారు. 2047 నాటికి ఈ రంగాన్ని 20 లక్షల డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గత పదేళ్లలో కొత్తగా 75 విమానాశ్రయాలను అందుబాటులోకి తెచ్చామని.. ప్రస్తుతం 149గా ఉన్న ఈ సంఖ్యను వచ్చే 2030 నాటికి 200కు చేర్చాలని నిర్దేశించుకున్నామన్నారు. 2023లో 1,622 వాణిజ్య పైలట్ లైసెన్సులు జారీ చేశామన్నారు. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ల సంఖ్య 2,700 నుంచి దాదాపు 4,000కి పెరిగిందన్నారు. ఈ ఏడాది అదనంగా 500 మంది ఉద్యోగులు చేరనున్నట్టు తెలిపారు.

# ప్రజలపై భారం మోపం

(మొదటి పేజీ తరువాయి)..

నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం: నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండా అరికట్టాలని, నిబంధనలు పాటించని కంపెనీలపై ఉక్కు పాదం మోపాలని మంత్రులు ఆదేశించారు. బతుకమ్మ చీరలు, విద్యా ర్థుల యూనిఫామ్‌ల తయారీపై ఆరా తీశారు. ఈ సమీక్షలో ఆర్థిక, రెవెన్యూ(విపత్తు) శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, అర్వింద్ కుమా ర్, నవీన్‌మిత్తల్ పాల్గొన్నారు.

# అదానీతో దోస్తీ.. అసలు మతలబేంటి?

(మొదటి పేజీ తరువాయి)..

బిజెపి ఆదేశాల మేరకు అదానీతో రేవంత్‌రె డ్డి కలిసి పని చేస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో అదానీతో పో రాడుతున్న కాంగ్రెస్ తెలంగాణలో ఎందుకు కలిసి పని చేస్తోందని ప్రశ్నించారు. మోడీ, అదానీ ఒక్కటేనని రాహుల్ గాంధీ అంటారని, రేవంత్ రెడ్డి కూడా ముఖ్యమంత్రి హోదాలో కాం గ్రెస్ జాతీయ శిఖరాగ్ర సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని మోడీ, అదానీ ఒక్కటే అని అన్నారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి దావోస్‌లో ఆయనతో ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపించారు.

ఇది అవకాశవాద, నీచ స్థాయి రాజకీయమని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత అదానీ పట్ల కాంగ్రెస్ పార్టీ వైఖరిలో మార్పు ఏంటని కెటిఆర్ పశ్నించారు.

అదానీ గ్రూప్ రాష్ట్రంలో పలు వ్యాపారాలలో రూ.12400 కోట్ల పెట్టుబడులను ప్రకటించిన నేపథ్యంలో కెటిఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీలు అనేక హామీలు ఇచ్చిందని, కానీ వాటిని నెరవేర్చడంలో విఫలమైందని మండిపడ్డారు. ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారని, కాంగ్రెస్ 420 హామీలను ప్రజలకు ఎప్పు డూ గుర్తు చేయాలన్నారు. రూ.2లక్షల రుణమాఫీ ఒకే విడతలో చేస్తామని రేవంత్‌రెడ్డి అన్నారని, ఇప్పుడు రుణమాఫీ దశలవారీగా చేస్తామని వ్యవసాయ మంత్రి అంటున్నారని గుర్తు చేశారు. ఎరువుల కో సం రైతులు లైన్‌లో నిలబడే పరిస్థితులు మళ్లీ వచ్చాయన్నా రు.బిఆర్‌ఎస్ ప్రభుత్వం అప్పులు కాదు, ఆస్తులు సృష్టించిందన్నా రు. బం గారు పళ్లెంలో పెట్టి తెలంగాణను కాంగ్రెస్‌కు అప్పగించామన్నారు.

# ఎమ్మెల్సీలుగా బల్మూరి వెంకట్, మహేశ్ గౌడ్ నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి)..

ఎన్నిక ఏకగ్రీవమే




రెండు స్థానాలకు ఇద్దరు అభ్యర్థులు మాత్రమే నామినేషన్ వేయడంతో ఎన్నిక ఏకగ్రీవం కానుంది. అయితే ఈ నెల 19న నామినేషన్ల పరిశీలన, 22న ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన తర్వాత ఫలితాన్ని అధికారికంగా ప్రకటించనున్నారు. 119 ఎమ్మెల్యేలు కలిగిన తెలంగాణ అసెంబ్లీలో సీపీఐతో కలుపుకుని కాంగ్రెస్‌కు 65 మంది సభ్యుల సంఖ్యాబలం ఉంది. మరోవైపు 39 మంది ఎమ్మెల్యేలు కలిగిన బీఆర్‌ఎస్ పార్టీ ఈ ఎన్నిక పక్రియకు దూరంగా ఉంది. దీంతో కాంగ్రెస్ తరపున ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు వేయడంతో ఎమ్మెల్సీలుగా బల్మూరు వెంకట్, మహేశ్ కుమార్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశముంది. నామినేషన్ల అనంతరం మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు లభిస్తుందనేందుకు ఈ ఇద్దరు నాయకులను శాసన మండలికి పంపడమే ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు.

# ఐనవోలు శ్రీ మల్లిఖార్జున స్వామి హుండీ లెక్కింపు



స్వామి వారి ఆదాయం రూ.1,0070,265



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

హనుమకొండ జిల్లా అయినవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి హుండీ లెక్కింపును గురువారం నిర్వహించామని ఆలయ కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆదాయం తేది.30.12.2023 నుండి తేది.18.01.2024 వరకు (18 రోజులకు) రూ.31,36,817/-(హుండీ ద్వారా) వచ్చినది. వివిధ టికెట్స్ ద్వారా ఆదాయం రూ.69,33,448/- వచ్చినది. మొత్తం రూ.1,00,70,265/- (టికెట్స్, హుండీ కలిపి) ఆదాయం వచ్చిందని తెలిపారు. మిశ్రమ వెండి, బంగారం తిరిగి హుండీలో వేయనైనది. గత సంవత్సరం కంటే రూ.16,21,369/- ఎక్కువగా వచ్చినదని నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ, వరంగల్ డివిజనల్ పరిశీలకులు జి.సంజీవ రెడ్డి, ఐనవోలు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ యం.మల్లయ్య, ఐనవోలు పోలీస్ స్టేషన్ ఏ.ఎస్.ఐ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ రఘునాథరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర సేవ సమితి సభ్యులు మహబూబాబాద్ వారు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామి వారి బ్రహ్మోత్సవాలలో సేవలందించిన అధికారులకు ధన్యవాదాలు

శ్రీ మల్లికార్జునస్వామి (ఐనవోలు) 2024 సంవత్సరము జాతర బ్రహ్మోత్సవాలను దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశానుసారంగా స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు అద్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లాలోని మొత్తం 16శాఖలు కలిసి జాతరలో 24ఐ7 పనిచేసి, భక్తులకు సేవలు అందించడం జరిగిందని ఆలయ ఈఓ నాగేశ్వరరావు తెలిపారు. జాతరలో భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా, ఇబ్బందులు కలుగకుండా సేవలు అందించిన వివిధ శాఖల అధికారులకు, పారిశుద్ధ్య సిబ్బందికి ఆయన పేరు పేరున కృతజ్ఞతలు, దన్యవాదాలు తెలియజేశారు.

# ఐటీఐల్లో టాటా సాంకేతిక నైపుణ్య కేంద్రాలు

హైదరాబాద్‌లో పెట్టుబడులకు క్యూ సెంట్రియో ఆసక్తి

(మొదటి పేజీ తరువాయి)..

వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో క్యూ సెంట్రియో కంపెనీ ప్రతినిధి ఎలమర్తి సమావేశమయ్యారు. ఐటీ రంగంలో మూడు దశాబ్దాలుగా తమ కంపెనీ ఎన్నో విజయాలు సాధించిందని క్యూసెంట్రియో కంపెనీ ప్రతినిధి ఎలమర్తి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో తమ కంపెనీ భాగం పంచుకుంటున్నదన్నారు. తమ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్ పరిధిలో దాదాపు 1000 ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ముందుకెళ్తామన్నారు. వ్యాపార అవకాశాలు, పర్యావరణ అనుకూలతలున్నందున హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు తమ సంస్థ ఆసక్తిని ప్రదర్శిస్తోందన్నారు. తగిన సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్టిఫియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ ప్రాసెస్ అటోమేషన్, మెషిన్‌లర్నింగ్, బ్లాక్ చైన్ సొల్యూషన్ వరకు వివిధ అధునాతన సాంకేతిక సేవలను ఈ సంస్థ అందిస్తున్న సంగతి తెలిసిందే.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066